బ్రహ్మానందం



బ్రహ్మానంద వైభవము

శ్రీ విద్యాప్రకాశానందగిరిస్వాములవారు

శ్రీ శుక బ్రహ్మాశ్రమము,
శ్రీ కాళహస్తి
1983

మొదటి కూర్పు 2000 ప్రతులు
1983

ప్రతులకు
మేనేజరు.
శ్రీ శుకబ్రహ్మాశ్రమము
శ్రీ శుకబ్రహ్మాశ్రమము పోస్టు
శ్రీకాళహస్తి (చిత్తూరుజిల్లా)

ముద్రణ
శ్రీ లక్ష్మీ అరుణ ప్రింటర్స్
[illegible]



ప్రస్తావన

ప్రతిజీవియు ఆనందము కొరకు పాటుపడుచున్నది
కష్టతరమగు ప్రశస్తమై విషయానందమును పొంది
తో తృప్తిపడుచున్నది కర్మబంధము తొలగుటలేదు
కాని ప్రయత్నపూర్వకము కొంతకే యత్నించినచో రారాజు
వలెనుండు సుఖదుఃఖ గొప్పసుఖము లభించుటయే కాక
బంధమున్న తొలగిపోగలదు అట్టి అపూర్వ ప్రయత్న
మే ప్రతిజీవియొక్కయు లక్ష్యము అట్టి లక్ష్యము సాధించ
గల వివిధ పద్ధతులు ఈ గ్రంథమున చక్కగ
ంపబడినవి ముముక్షువులు వానిని గూర్చి తెల్సగ
కొని సాధించి మహత్తరమైన ఆత్మానందము యొక్క
ఫలితమ ఈ జీవితమునందే పొంది ధన్యులగుదురు గాక!

ఇట్లు
ప్రకాశకులు

తిరుమల తిరుపతి దేవస్థానమువారు ఈ గ్రంథముద్రణకు రు 5000 00 లు (ఐదువేలరూపాయలు) సహాయము చేసిరి వారికి మా కృతజ్ఞతలు

ఇట్లు

ప్రకాశకులు

ఓం

బ్రహ్మానంద వైభవము

1 బ్రహ్మానందమే జీవితలక్ష్యము

బ్రహ్మానందముయొక్క మహిమాతిశయము

బ్రహ్మానందం పరమసుఖదం కేవలం జ్ఞానమూర్తిం
ద్వంద్వాతీతం గగనసదృశం తత్త్వమస్యాదిలక్ష్యమ్
ఏకం నిత్యం విమలమచలం సర్వధీ సాక్షిభూతం
భావాతీతం త్రిగుణరహితం సద్గురుం తం నమామి

బ్రహ్మానంద స్వరూపుడును పరమ సుఖము నొసంగు వాడును కేవలము జ్ఞానమూర్తియు ద్వంద్వములకు అతీతుడును ఆకాశమువలె సర్వవ్యాపకుడును సూక్ష్మరూపుడును తత్త్వమసి మున్నగు మహావాక్యములకు లక్ష్యమైన అద్వితీయుడును, నిత్యుడును, నిర్మలుడును, నిశ్చలుడును సమస్త ప్రాణికోట్లయొక్క బుద్ధులకు సాక్షియై యున్నవాడును భావాతీతుడును, త్రిగుణరహితుడును అగు ఆ మూర్తి యగు సద్గురువునకు నమస్కరించుచున్నాను

జీవుడా! ఏల యీలాగు చెదరెదవు! ఈ సంసార కూపమున పడి చిక్కులయందుటల నొందుచున్న నీకు విముక్తిమార్గము లేదా! దుఃఖము పోఁగొట్టుకొను ఉపాయము గోచరించుట లేదా! ఆనందమున కేల నీకు కొఱత కలిగినదో విచారించి చూచితివా! విచారణ చేయుటచే ఈ దుఃఖమునకు గలకారణము ఆనందమునకే మాత్రము నీకు లోటు కలుగనేరదు ఆనందము నీ స్వరూపము నీపైన క్రింద ప్రక్కల బయట లోపల ఆనందము పొంగి పొరలుచున్నది ఆనంద సాగరములో నీవు మునకలిడుచున్నావు కెరటముల ఆనందము నీవు ఆ పరమరహస్యమును తెలిసికొనకపోవుటచే నీ దుఃఖములన్నిటికి మూలకారణము రాత్రి గాఢనిద్రయందు చున్నప్పుడు నీకు కలిగిన ఆనందము ఎచటనుండి వచ్చినది! ఒక వస్తువును నీ వపుడు తినలేదు, త్రాగలేదు, చూడలేదు అనుభవించలేదు అయినను అంత సుఖ మెట్లు కలిగినది! అది బయటనుండి వచ్చిన సుఖముగాదు లోపల దాగిన సుఖము మేలుకొని మనస్సును లయముచేసి అట్టి అవిచ్ఛిన్నసుఖమును అనుభవించుటను అభ్యసించవలెను. అదియే సమాధిస్థితి తురీయము (Super conscious state) అట్టి స్థితిని బాగుగ అభ్యసించి నీ జన్మహక్కైన బ్రహ్మానందము నొందుము. అది భూమిని చుట్టుటచే చర్మమును చుట్టివేయుటము సంభవించును,

కావున జీవుడా! నీవు తెలిసికొని ఇక నీ చిన్నతనము మానివేయుము

1) శక్తియుతయు [illegible]
లోని శక్తి [illegible] ధైర్య [illegible] కొరగి [illegible]తన్నా
నేను అల్పుడ నేను దుఃఖిని
అనుచు ఏల పరితపింతువు
సర్వశక్తుల నిలయమైన
ఆత్మ నేనని ధైర్యమొందుమా
తత్త్వసారము తెలిసికొనన్నా
సద్గురుని చేరి హితము కనగాని బాధమొందకన్నా

[illegible]

2) పరమ సౌఖ్యమె నీవు కోరన్నా
దుఃఖమెప్పుడు లేశమయినను నీకు లేదన్నా
మనసు చేసెనె దుఃఖమేర్పడు
మనసుదాటిన దుఃఖమెచట
మనసులేని ఆత్మయందున
ఎల్లవేళల స్థితిని బడయుమా ॥శ॥

Stand up O lions! Shake of the delusion that you are sheep You are souls immortal blest

* [illegible] 108 [illegible]

and free తో వివేకానందస్వామి ఉద్బోధించిరి. నీవు
దుర్బలుడవుకావు దుఃఖమువాడవు పరమానందరూపుడవు.

ఇక తృప్తి నిత్యమైనదగు బ్రహ్మానంద మెట్టిదో
విచారించెదము:- బ్రహ్మానందము వర్ణించుటకు అలవికానిది
అది అనుభవైకవేద్యము అయియున్నది. అది ఎట్టిదో
ఎవరైనను వర్ణించగలరా! అట్టి బ్రహ్మానందమునుగూర్చి

> సమాధి నిర్ధూతమలస్య చేతసో
> నివేశితస్యాత్మని యత్సుఖం భవేత్
>
> న శక్యతే వర్ణయితుం గిరా తదా
> స్వయం తదంతఃకరణేన గృహ్యతే

ధ్యానముయొక్క అభ్యాసముచే మన మాలిన్యము తొలగుచు
రాగా అప్పుడు బుద్ధిని [illegible] మహానీయులు ఎట్టి సచ్చి
దానందమును అనుభవించెదరో అద్దాని వాక్కుతో మన
ము వర్ణించజాలము. అది వారివారిచేత స్వయముగ అను
భవింపబడదగినదే అయియున్నది. ఎంతవారైనా అట్టి తీపితో
తల్లిపాలు త్రాగుచున్న దూడని [illegible] పట్టుకొని లాగి
నను అది [illegible] వచ్చు [illegible] నిద్రయందు నిశ్చ
లరై బ్రహ్మానందమును [illegible] అట్టి
ఆనందమై [illegible] ఇచ్చు [illegible]
ఆయానందము త్రెంపుచేసి దుఃఖము నవశేషమైనను
లేనిది [illegible] ఆ బ్రహ్మానందమునకొద్ది
[illegible] చనును

న సుఖం సురేంద్రస్య న సుఖం చక్రవర్తినాం
యత్సుఖం వీతరాగస్య మునేరేకాన్తవాసినః

రాగద్వేషరహితుడై ఏకాంతమున ధ్యాననిష్ఠయందు బ్రహ్మానంద మనుభవించుచుండువానికి కలుగు సుఖము దేవేంద్రునకుగాని చక్రవర్తులకుగాని కలుగనేరదు

యస్యైకలేశలవ విస్ఫురణేన విశ్వ
మానందతి ప్రచురభాగ్య పదాపిందిం

తద్బ్రహ్మ పూర్ణసుఖమాత్మతయోపలభ్య
క స్తత్త్వ విద్భ్రమితు మిచ్ఛతి భావ్యకల్పే

ఏ బ్రహ్మానందముయొక్క లవలేశపు స్ఫూర్తిచేత ఈ ప్రపంచమందలి సమస్త ప్రాణులు ఆనందము ననుభవించుచున్నవో, అట్టి ఆనందమే తన ఆత్మయని గ్రహించిన ఏ తత్త్వవేత్త ఇత రు ద్వైత భూతమగు దృశ్యభోగ్యము ననుభవించుటకు ఇచ్ఛగించును ?

శ్రీ శంకరాచార్యులవారు తమ మనీషా పంచకమున బ్రహ్మానందముయొక్క చక్కటి వివరణమును ఈ ప్రకారముగ గావించినారు —

యత్సౌఖ్యాంబుధి లేశలేశత ఇమే శక్రాదయో నిర్వృతాః
యచ్చిత్తే నితరాం ప్రశాన్తకలనే లబ్ధ్వా మునిర్నిర్వృతః

యస్మిన్ స్థిత్వా పరమానందతో గళితరజస్తమో హి
బ్రహ్మవిత్
యః కశ్చిత్ సురేంద్రవందితపదం నూతం మహేశా మమ

ఏ బ్రహ్మానంద సముద్రము నొక్క వదేశమును గ్రహించి ఇంద్రుడు మొదలైనవారు పరమానంద పడు చున్నారో చేరిన తమ హృదయమున ననుభవించుచు మునీశ్వరులు పరమశాంతిని పొందియున్నారో నిక్కమైన ఏ సుఖ సాగరమున తమ బుద్ధిని యుంచి పరా బ్రహ్మవేత్త సాక్షాత్ పరబ్రహ్మమే యగుచున్నాడో దేవేంద్రునిచే కూడ వంద నీయమైన అట్టి నిరతిశయ బ్రహ్మానందము నిత్యముగ నీకు నిత్యస్వరూపము.

బ్రహ్మానందమనది ఒక నిధిగా నిక్షేపముగా శాస్త్రములందు వర్ణింపబడియున్నది లోకములో ధనమున్నవా ముని జనులు ఆహా జాగరితగ రాత్రింబగళ్ళు కాపాడు చుందురు అట్టి బ్రహ్మానందమను నిధి అహంకారమను సర్ప ముచే రక్షింపబడుచున్నదనియు ఆ యహంకారమును తొలగించినచో మాత్రమే దివ్యానందానుభూతిని జనులు బడయగలరనియు ఏ సాధకుని ధీరుడో అహంకారమును సాధించి పరమానంద మనుభవించుచున్నాడనియు ఈ క్రింది శ్లోకముద్వారా స్పష్టముగ బోధపడుచున్నది

బ్రహ్మానంద నిధిర్మహాబలవతాఽహంకార ఘోరాహినా
సంవేష్ట్యాత్మని రక్ష్యతే గుణమయైశ్చండైస్త్రిభిర్మస్తకైః

జ్ఞానాత్మమహోపినా ద్యుతిమతా విప్రర్ష శీర్షత్రయం
ధ్యానల్యాహిమిమాం సుఖకరం ధీరోమ భోక్తుం క్షమః

(వివేక చూడామణి)

శ్రీ బ్రహ్మానంద రసానుభూతిని బడసిన మహానీయుల
పెక్కు అనుభవ వాక్యము లెన్నియో వేదములందును
యోగవాసిష్ఠమున దును ఇతర శాస్త్ర గ్రంథములందును
గ్రాక చెప్పఁబడినవి. కాని పఠించినచో అట్టి సాక్షా
త్కారముచే జీవు డెట్టి మహదానందమును పొందుచు ఉనో
స్పష్టముగ తెలియఁగలదు. ఇట్టియు జీవుని అంతరంగమున
గల మహోన్నత ఆనందమునకు ఆ స్త్రీయు తలకో
నలు సహితిగి పరమాశ్చర్యము నొందుచుందురు. అట్టి
యానంద స్వరూపం ఇట్టి సమస్త లక్ష దుఃఖములకు పరాకాష్ఠ
గురు బ్రహ్మానందమును అనుభవించుటకు చక్కటి అవకాశ
ప్రకృతినది కలాయని మహాత్ములు బోలోని సంతోషించు
చుందురు

అట్టి అపారమైన ఆనందమే మానవుని స్వరూపము
యగును. అజ్ఞానముచే అతడు తాను జడమగు దేహమని
పంచభూతాత్మకమైన ఆకారము భిన్నవస్తువని (దేహమని)
యెంచి దానిపై మమత్వము కలిగి ఇంద్రియసుఖములకే
సమసుఖములనియు ప్రాపంచిక వైభవములే జీవిత లక్ష్య
మనియు తలంచి అమూల్యమైన మానవజీవితమును వ్యర్థ
ము గను చేయుచున్నాడు. దృశ్య వ్యామోహములోపడి

బ్రహ్మానందమునకొరకు వైభవమును ఎటు గణింపగలుగువాడు కాని మహనీయులు శాశ్వతమగు సద్బ్రహ్మానందమునకొరకీలు ఆ వైభవమును గుర్తింపగ దానిని అనుభవించుచుండిరి. రాజ్యములకు తృణప్రాయముగ వదలివైచిరి. బుద్ధుడు సర్వైశ్వర్యపూర్ణమగు రాజ్యవైభవమును విడచి తృటిలో త్యజించినవాడై బ్రహ్మానందము కొరకై యత్నించెను. సకల సామ్రాజ్యము అట్లే భగీరథుడు అరణ్యమునకు ఏగెను. రాజులున్ను విషయానంద సుఖములను రాజ్యాదులను విడనాడి బ్రహ్మానందము కొరకై తీవ్రతరసాధనలు చేసి ఐక్యమును పొంది కృతార్థులైరి. ప్రపంచ వైభవము ఏపాటి! బ్రహ్మానందవైభవ మేపాటి!

> అతః పరానంద రసానుభూతి
> ముత్సృజ్య శూన్యేషు రమేత విద్వాన్
> చంద్రే మహాహ్లాదిని దీప్యమానే
> చిత్రేందు మాలోకయితుం క ఇచ్ఛేత్

మహత్తరమైన బ్రహ్మానందానుభవమును విడిచి కేవల శూన్యమైన (మిథ్యాగోచరములైన) ప్రాపంచిక విషయములందు ఏ వివేకవంతుడు ప్రీతి గొనును! మహానంద మొసంగు చంద్రుడు వెలుగుచుండగా చిత్రమందలి చంద్రుని ఎవరు చూడగోరును!

శ్రీ వాల్మీకిమహర్షి తమ యోగవాసిష్ఠ మహాగ్రంథమును ప్రారంభించుచు బ్రహ్మానందస్వరూపుడగు పరమాత్మకు నమస్కారము చేసెను—

స్ఫురత్తి పీతకా యస్మాదానందస్యాంబరేఽవనౌ
సర్వేషాం జీవనం తస్మై బ్రహ్మానందాత్మనే నమః

ఏ ఆనందసాగరమునందలి లవలేశమే చిన్నకొంచెమే సమస్త ప్రాణికోట్లకును జీవనమై యలరుచున్నదో అట్టి బ్రహ్మానంద రూపునకు వందనములు నమస్కారము.

బ్రహ్మానందముయొక్క నిర్వచనమును గావించుచు బృహదారణ్యకోపనిషత్తు ఈ క్రింది విధముగ చెప్పుచున్నది

స యో మనుష్యాణాం రాద్ధః సమృద్ధో భవత్యన్యేషా మధిపతిః సర్వైర్మానుష్యకైర్భోగైః సంపన్నతమస్స మను ష్యాణాం పరమ ఆనందోఽథ యే శతం మనుష్యాణా మాన న్దాస్స ఏకః పితౄణాం జితలోకానామానందోఽథ యే శతం పితౄణాం జితలోకానామానందాస్స ఏకో గంధర్వలోక ఆనందోఽథ యే శతం గంధర్వలోక ఆనన్దాస్స ఏకః కర్మ దేవానామానన్దో యే కర్మణా దేవత్వ మభిసంపద్యన్తే అథ యే శతం కర్మదేవానా మానన్దాస్స ఏక ఆజానదేవా నామానన్దో యశ్చ శ్రోత్రియోఽవృజినోఽకామహతోఽ థ యే శతం ప్రజాపతిలోక ఆనన్దాస్స ఏకో బ్రహ్మలోక ఆనన్దో యశ్చ శ్రోత్రియోఽవృజినోఽకామహతోఽథైష ఏవ పరమ ఆనన్ద ఏష బ్రహ్మలోకస్సమ్రాడితి హోవాచ యాజ్ఞవల్క్యః।

ధనధాన్య సంపత్సమృద్ధుడును సర్వులకు అధిపతియు నగు సమస్తమానవభోగములతో కూడియున్నవాడును అగు

స్వర్గస్థితులక్కు ఆనందము: ఒక మానుష్యానందము దానికి నూఱురెట్లు ఒక పితరుల ఆనందము దానికి నూఱురెట్లు ఒక గంధర్వానందము దానికి నూఱురెట్లు ఒక కర్మదేవతల ఆనందము దానికి నూఱురెట్లు ఒక ఆజానదేవతానందము దానికి నూఱురెట్లు ఒక ప్రజాపతిలోక ఆనందము దానికి నూఱురెట్లు ఒక బ్రహ్మలోక ఆనందము దానికి అనేకరెట్లు పరమానందము బ్రహ్మానందము

లోకములోగల సమస్త ఆనందములును బ్రహ్మానందమునం దిమిడి యున్నవి. కావున అద్దానిని మహాత్ములు సౌఖ్యాంబుధి అనగా ఆనందసముద్రము అని వర్ణించిరి అట్టి మహోన్నతసుఖము అట్టి ఆనంద(బ్రహ్మానందము జీవుల స్వరూపమే అయియుండ ఇట్టి ఏల అజ్ఞానులై ప్రయత్నించ రాదు! క్షణికమై దుఃఖమిశ్రితమై మిథ్యాభూతమై కల్పితమై యట్టి విషయసుఖసంపాదనమందే ఏల జీవితము ధారపోసవలెను పిల్లలగువారల్లన్నటిని చేయుట ప్రతిబింబము వలె వారు ప్రాణులకు బింబస్వరూపమైన సద్వస్తువు కొఱకే బ్రహ్మానందరూపమగు స్వస్వరూపాత్మ సాక్షాత్కారము కొఱకే వారు ప్రయత్నించుదురు అట్లు ప్రయత్నించి బ్రహ్మానందానుభూతిని బడయుటచే వారు కృతకృత్యులై కర్తగా కృతార్థులై యున్నది

యాజ్ఞవల్క్యుడు అద్వైతసిద్ధుడు సిద్ధులు మొదలైన వారికి ఆత్మజ్ఞానమును బోధించి జనకమహారాజు మహాత్ముడగు తన జ్ఞానభూమిక బడయుచు ఈ విధముగ చెప్పెను.

ఆత్మయను మణిని పొంది అద్దాని నవలోకించుచు (ధ్యానించుచు) ఇతర చేష్ట లెవ్వియుఁజేయ వానికైన ఏకాంతముగ బ్రహ్మానంద మనుభవించుచు సుఖస్వరూపముగ నుండె నట మీ చిత్రమా! ఈ చంచల సంసారము ఆత్మకు సుఖదాయకము కాదు. కావున నీవు శమించుము. నీవు శమించినచో విక్షేపరహితమై సారభూతమైనట్టి ఆత్మసుఖము బ్రహ్మానందము లభించును. ఇక బ్రహ్మాదులున్ను జ్ఞానోదయము గాంచినవారట ఈ ప్రకారముగ ఉపదేశించిరి— అనంతానంద దాయకమై పరమశాంతి ప్రదమైనట్టి ఈ శుద్ధ చిన్మయ ఆత్మ) దృష్టి భిన్నులైనట్టి యందును నేటికైన యున్నది యట్టి ఆత్మానందము మనుజుని ఈ సందడిలోగలది. జగద్రాజ్యము యొక్క మహిమలు మనుజుని చిన ఒకింతైన సుఖము నిచ్చునవి కావు యగును. ఎవడు సర్వోత్తమమగు ఈ బ్రహ్మవిద్యామృతమును అంతరంగమున ఆస్వాదించునో అట్టి పరిపూర్ణుడగు విషయసుఖము నాశించైనను నాదరించి యున్నవ్వ [illegible] సుఖసాధనములను పూర్ణముగ బొందినవాడే యగును.

ఈ ముల్లోకములందును వాస్తవము మొక్కైనను కడు వెలయునగా రాజ్యమును పొందియు మహావీరుడు [illegible] గొనుచున్నాడు సమస్త సుఖములున్ను ఆత్మయందే లదు [illegible] రాజుల పేల ఆరాధించుటకేమి! మహాదాంత్య మనుజుడు ఈ ఆత్మయను [illegible] బంధువు దర్శించుట [illegible] మాతపాశముల న్నయం విచ్ఛిన్నమై పోవును. కామ క్రోధాది శత్రువు లందరును క్షీణించి పోవుదురు. [illegible]

తెల్పియు మన్నను చేదింపబడుదురు. అహా! కలిం గొనదు [illegible] నీవుడు కలింగొంటిని చూపబడిన దంతియును గూంచితిని. జీవి పొందినవా ఇక పొందవలసిన దిద్దియు లేని గుఱుడనై అట్టి ఆ త్రయ పదార్థమును ఆత్మను, బ్రహ్మ పదమును నీవుడు పొందితిని ఓ ఆత్మదేవా! నీవు సమస్త మా సర్వోత్కృష్టుడవు నిర్మలుడవును అగు నీవు గ్రొత్తపడిన కడవ ఈ దేహ భోగమహాహములు [illegible] యున్నది నాకిపుడు దుఃఖించుట లేదు

సత్ చిత్ ఆనందములే పరమాత్మయొక్క స్వరూపములగుటచేత ఆత్మ సాక్షాత్కారముచే కలిగెడు ఆనందానుభూతి తెల్పుటకు శక్యముకాక కలదు ఆనందము సర్వుల కీనిని [illegible] తెలుపుటకు కాకాలు సన్న్యాసుల నామధేయములు చివర అని ఆను పదము విధిగ చేర్చబడుచున్నది (యోగానంద [illegible] విధముగ) అట్టి [illegible] ఆత్మానుభూతి బ్రహ్మానందమును ఎట్లు పడయగలరో ఆ పద్ధతులు, సాధనోపాయములు ముందు ఈ గ్రంథమున తెలుపబడగలవు

ఏ ఆనందము కొఱకై నిత్యమంతట సమస్త ప్రాణులును తహతహలాడుచున్నవో ఏది సర్వులయొక్క జీవనమై యలరుచున్నదో పెద్దలయొక్క అను భూతి బ్రహ్మస్థిత స్థానమంతయగాగల ప్రాణకోట్లకు [illegible] మనస తృప్తిని తుష్టిని ప్రీతిని ఉత్సాహమును ఉల్లాసమును కలుగజేయుచున్నదో

ఏది విషయ పరబ్రహ్మముయొక్క మాదు లక్షణములగు సత్
చిత్ ఆనందములలో ప్రధానమగు దానియగల్గి దో ఆట్టి
బ్రహ్మానందము ఎంతటి మహా వ్యాప్తమైన పదార్థము దానిని
వాంఛించని వ్యక్తి లోకములో ఎవరైన ఉండగలరా ? ఉద
యము నిద్రలేచినది మొదలు మరల పండువరకు ఇప్పుర
వరకు మొదలుగొని కోరికలను వలచిన ప్రతిజీవియు ప్రతి
క్షణము అట్టి ఆనందము కొరకే ఆతురత చెందుచున్నాడు.
అట్టి ఆనందమును కోరిన అవరోధము కలిగినచో దానిని తొల
గించుటకై రోగ నివేయుటకు ప్రయత్నించుచున్నాడు.

అయితే ప్రతిజీవి ఆనందమే వాస్తవముగ ఆన దియని
భావించి దానికొరకు వెదకుచున్నాడు. అదియే అతని పొర
పాటు. ఇంద్రియములద్వారా లభించు విషయానందము
శాశ్వతమైనదికాదు అవిచ్ఛిన్నమైనదికాదు అది కొద్దికాల తి
రిగి మానిపోవును అగాధమైన దుఃఖములోనికి దింపును

సుఖమల్పం బహుక్లేశం విషయగ్రాహిణాం నృణాం
అనన్తం బ్రహ్మనిష్ఠానా మితి వేదాన్తకిండిమః

అని శ్రీ శంకరభగవత్పాదులు ఆత్మబోధ యందు
లిఖించియున్నారు.

యే హి సంస్పర్శజా భోగా దుఃఖయోనయ ఏవ తే
ఆద్యన్తవన్తః కౌన్తేయ న తేషు రమతే బుధః

ఆ శ్రీకృష్ణపరమాత్మ గీతయం దు వ్యక్తపఱచినట్లు విధముగను ద్రవ్యవిషయములు వలన లభించు ఆనందము పరిపూర్ణమైనదికాదు పైగా దుఃఖమిశ్రితమైనది క్షణము లోన గలిగి పైపైన ఆనందముగా తోచునది కావున అట్టి అల్పానందములతో జీవితములో అమూల్యమైన ఘడియలను ధారపోయక శాశ్వతముగను ఆత్మానందమునకై బ్రహ్మానందమునకే విజ్ఞుడు ప్రయత్నించవలెను

ఆనందమే పరబ్రహ్మము ఆనందమే జీవుని నిజస్వరూపము ఆనందపరిపూర్ణుడగు జీవుడు తన స్వరూపమగు నిత్యానందమును మఱచి దుఃఖించుట హాస్యాస్పదమే యగును. భ్రాంతివలననే అట్టి వైపరీత్యము సంభవించినది కావున సద్గురూపదేశముచే తిరిగి తన యథార్థస్వరూపమును గుర్తెఱిగి అట్టి అవిచ్ఛిన్న బ్రహ్మానందమునందే స్థితిగలిగి చిదానందరూప శివోఽహం శివోఽహమ్ అని ఎలుగెత్తి చాటుచు ముక్తుడుగ మానవ జీవితమును సార్థకము చేసికొనవలెను అట్టి భువనోన్నత ఆనందానుభూతియే జీవిత లక్ష్యము

ప్రతిమానవుని కర్తవ్యము అట్టి అవిచ్ఛిన్న అక్షయ బ్రహ్మానందమును బాగుగ తెలిసికొని అద్దాని ప్రాప్తికొఱకై అనవరత కృషి సలుపవలయును ఆ యానందము నశించునదికాదు. తొలగిపోవునదికాదు తొలగింపబడుటకు వీలు లేనిది అది సత్యానందము నిత్యస్వరూపము అందలి

కొంత్ర్య కర్తృతో ఆ ఆనందము అది అవిచ్ఛిన్నమైనది
త్రెంపలేనిది అవ్యయమైనది

వినాశ మవ్యయస్యాస్య న కశ్చిత్కర్తుమర్హతి

అని గీతాచార్యుడు పేర్కొనిన చందమున ఆ ఆనంద మునకు నాశము లేదు అట్టాని వినాశమును ఎవరును చేయ లేరు. తెలిసియో తెలియకనో సర్వజీవులును ఆ ఆనందమునే అపేక్షించుచున్నవి అట్టి ఆనందోన్ముఖముగనే ప్రయాణము సల్పుచున్నవి కాని తమ తమ వ్యావహారాంతరాళమున తలయుచున్న ఆత్మ స్వసిద్ధమైన ఆనందస్వరూపమని తెలి యక, ఆనంద మహాసాగరము కాదుగా చిన్న చిన్న అల్ప సుఖములకొఱకై విషయానందములకొఱకై ఎండుట ఆశ్రీలు పాకుచున్నారు

యస్త్వాత్మమత మాత్మస్థో సుఖం బాహ్యా మపేక్షతే
కరస్థం పాయసం త్యక్త్వా స మూఢో లేఢి కూర్పరం

ఎవడు ఆత్మసుఖమును వదలి బాహ్య మందలి విషయ సుఖ మును అపేక్షించుచున్నాడో అట్టివాడు అరచేతియందున్న పాయసమును వదలివైచి మోచేతిమీదుగా కారిన ఉత్తర పాయసలేశమును నాకువాడే యగును — అని శ్రీ శంకరభగవ త్పాదులు మహావాక్యదర్పణమునందు సెలవిచ్చి యున్నారు.

ఆనందమును అపేక్షించనివాడు ఈ ప్రపంచ మందు లేడు కీటకాది బ్రహ్మపర్యంతము ప్రతి ప్రాణియు

ఆనందమునే వాంఛించుచున్నది తన స్వరూపము ఆ యనరు
కాబట్టియే అట్టి వాంఛ సర్వజీవులకును కలుగుచున్నది
పోగొట్టుకొనిన తన ఆనందమును తిరిగి సంపాదింపవలెనని
ప్రతి ప్రాణియు తహతహలాడుచున్నది మరచిన తన స్వరూప
మును ఏనాటికైనను తిరిగి పొందవలెనని అభిలాష కలిగి
యుండుచున్నది ప్రాణికోట్లయొక్క ఆనందాన్వేషణము ఈ
కారణ విధియే కలుగుచున్నది

పరిపూర్ణ సుఖము బయట వస్తువులందు లేదు ఆత్మ
యందే కలదు కనుకనే సమాధి స్థితి యందు జీవుడు బాహ్య
పదార్థము లన్నిటిని పరిత్యజించి తనలో అణిగియున్న సుఖాను
భూతిని పొందుచున్నాడు ధ్యాననిష్ఠయందు నిలుకడ కలిగిన
వారు తన ఆత్మయందు గాంచు సుఖము చెప్పనలవికాదు
అజ్ఞానిని మహాత్ములు తప్ప నెరుంగరు అది అనుభవైక
వేద్యమగు సుఖము

వాచా వక్తుమశక్యమేవ మననా మన్తుం న వా శక్యతే
స్వానన్దామృతపూరపూరిత పరబ్రహ్మాంబుధేర్వైభవమ్
అంభోరాశి విశీర్ణవార్షికశిలాభావం భజన్మే మనో
యస్యాంశాంశలవే విలీనమధునాఽఽనన్దాత్మనా నిర్వృతమ్

వాక్కుచేత చెప్పుటకుగాని మనస్సుచేత తలంచుటకుగాని
వీలుపడనిది ఆ ఆత్మానందానుభూతి ఆ ఆనందము అవధులు
లేని సముద్రము వంటిది మనస్సను వడగండ్ల వంటిది అట్టి

ఆత్మ యను సముద్రములో పడి విలీనమై ఆత్మాకారమై పో[illegible] గుచు [illegible]నంద మగ్నుడగుచున్నాడు. అది శ్రీ శంకర భగవత్పాదులు వివేకచూడామణియందు అర్ణవమునకు [illegible] నిద్రలోని మను జుడు గొప్ప సుఖమును బడయుచున్నట్లు బ్రాహ్మీ స్థితి యందు [illegible] నిద్రయందు మనస్సు లయించినను అది జడస్థితి. బ్రాహ్మీస్థితి కాబట్టి అది అంత గొప్పస్థితి కాదు. సకలవృత్తులను నిగ్రహించుకొని కదా మేలుకొని మనస్సును లయము చేసికొనవలెను. అదియే మహో న్నత సమాధిస్థితి. అదియే ఆత్మస్థితి. బహుకాలము ప్రయత్నము చేసిన సాధనాభ్యాసముచేతను వైరాగ్యభావముచేతను ఆత్మ తురీయస్థితి తప్పక చేకూరగలదు.

అది గొప్ప బ్రహ్మానందస్థితి కాబట్టియే శ్రీకృష్ణ పరమాత్మ అర్జునునకు బోధించు గీతలో వక్కాణించెను.

యం లబ్ధ్వా చాపరం లాభం మన్యతే నాధికం తతః
యస్మిన్ స్థితో న దుఃఖేన గురుణాపి విచాల్యతే

కోటి కొలది ధనముకంటె గొప్ప లాభ ముగ పొందినట్లుగనో శరీరమందు విలాసముగ [illegible] యున్నతో ఎట్టి భయంకర దుఃఖమునకు చలింపకయుండునో అదియే ఆత్మస్థితి. కాబట్టి విజ్ఞుడు అట్టి ఆత్మస్థితి కొరకై అధికముగ యత్నమును సలుపవలయును.

2)

ఒకింత విషయసుఖమునకొఱకై దూరదూరముగ
పోయి అవస్థలు పడుచుండెడు నల్పసుఖములకు స్వశక్తి
యగు గొప్పదు లభింపగలదని తెలిసికొనుట కు తన
అతిసమీపమున నున్నదై తన స్వరూపమే అయి యుండు
చున్నట్టి పరిపూర్ణ ఆత్మసుఖము కొఱకై ఏల అన్వేషింప
రాదు! చేతిలోనున్న పండు వదలి చెట్టు ప్రతిబింబి
చిన పండుకై ఆశించుట బుద్ధి యగునా!

బాహ్యవస్తువులు ఒకింత సుఖమును కలుగజేసినను
మరల కొంతకాలమునకు దుఃఖదాయకములై పరిణమించును
విషయ సుఖము దుఃఖమునుకూడ కలదేంట గొప్పదేమి
యుండును. అది దుఃఖమిశ్రితమైన సుఖమన్నదే చెప్పవల
యుండును పైగా అది పరిచ్ఛిన్నమైనది. మోదము, ప్ర
మోదక యున్నది. కావున కలవారు ఆ ద్దానిని ఆశించక
భగవానులు సూచించినారు

విజ్ఞుడగువాడు శ్రోత్రియుని ఆనందమునే ఆపేక్షిం
చవలెను. అవిచ్ఛిన్నమగు ఆనందమునే కాంక్షించవలెను. ఆ
అంతర్ముఖ ఆనందము ఆత్మయందే కలదు దృశ్యమైన దేని
యందు లేదు అందువలన ముముక్షువగువాడు ఇంద్రియార్థ
ములు యందు విరాగము కలిగి అంతర్ముఖుడై ఆనందరూపమగు
మగు ఆత్మయొక్క దర్శనేచ్ఛ అందు నిమగ్నుడై పరిపూర్ణ
ముననుభవించుట జీవితమునకు చరితార్థము నొసగును

ప్రపంచములోని ఏ పదార్థమైనను తీర్పనట్టి తెంపు
తో ఆనందమును ఒసఁగఁజాలునా? ఒక గంట
రెండుగంటలసేపైనను అవిచ్ఛిన్నమైన సంతృప్తిని పంతో
మనకు గలుగఁజేయుచున్నదా? లేదు. రాజాధిరాజులు
అనుభవించు సుఖములైనను తాత్కాలికమైనవే. వె టనే
ఏదియో యొక దుఃఖమువచ్చి ఆ సంతోషమును అపహరించి
వేయుచున్నది. అట్టి చంచల సుఖములకు ఏమైన విలువ
యుండునా? అది అపాయములతో గూడిన భయప్రదము
సుఖములని శాస్త్రకారులు ఏమాత్రము విలువ ఇవ్వలేదు
అది సుఖమును కలిగించునట్లు తోఁచినను లోన అపారమగు
దుఃఖమును కలిగించును. కనుకనే గీతాచార్యుడు
వకీలు వచ్చే బుధః — వానియందు తెలివిగలవాడు
ఆసక్తిఁ బొందడు అని సెలవిచ్చెను.

యయాతి రెండు వేలవత్సరములు కాలము ఆక్ష్మ
భోగములను పరిపూర్ణముగ అనుభవించి తుదకు వానిచే
శాశ్వతమైన శాంతిగాని పూర్ణసంతృప్తిగాని కలుగనే కలుగ
దని బ్రహ్మోపాసించి లోకులకు చాటెను. ఏమియనగా
విషయభోగముల సారము లేదని చెప్పినతో
ఆ మాటకు లోకము విలువ నొసంగకపోవచ్చును. అది
అభావ వైరాగ్యమని త్రోసివేయవచ్చును కాని ఒక మహా
రాజ చక్రవర్తి భోగభాగ్యములు సకల సంపదలు తన అధీన
మందు గలిగియుండి ఓ యౌవనకాలమునాఁడు వదలక

రెండు యోగ మునులు — నీతియగుచుం సమస్త ఇంద్రియ
సుఖములు అనుభవించి తెలిసిన అభిప్రాయమునకు తృప్తి
కలుగనందున యు పుర అందుచే లోకములకు దాటిన
అంతకముదునగా—— ఓ జనులారా! అనుభవించినకొలది
కోరికలు పెరుగుచుండునేగాని తరగవు. నిశ్చయముగా నెయ్యి
పోసిన అగ్ని ఎట్లు విజృంభించునే కాని తరిగిపోదుగదా!
అట్లే కోరికలున్ను ఎంత అనుభవించినను చాలు అని అనవు.
అనవు ఎన్ని నదులు వచ్చి సముద్రములో పడినను సము
ద్రము తృప్తినొందనట్లు మనస్సునకు ఎన్ని ప్రాపంచిక సుఖ
ముల ననుభవించినను, తృప్తిని శాంతిని పొందలేదే
యుండును."

పతంజలియోగము నిర్వాణప్రకరణములో ఒక విద్యా
ధరునియొక్క ఉపాఖ్యానము చెప్పబడియున్నది. ఒకానొక
విద్యాధరుడు వేలకొలది సంవత్సరములు రాజ్యమేలి దేవ
లోకము జయించి బ్రహ్మాది స్తంబపర్యంతముగల సమస్త
సుఖములను కడువారు అనుభవించి పిదప అసంతృప్తినే వెల్ల
డించెను. పరిపూర్ణశాంతి, పరిపూర్ణ సుఖము వాసనలు లేనప్పుడు
కలుగజేసేదని అతడు బాహాటముగ వెల్లడించి శాశ్వతమగు
ఆత్మసుఖమునకై తీవ్రముగ పరితపించెను

ప్రాప్తేన యేన నో భూయః ప్రాప్తవ్య మవశిష్యతే
తత్ప్రాప్తౌ యత్నమాతిష్ఠేత్కష్టయాపి హి చేష్టయా

దేనిని పొందినచో తిరిగి మరి దేనిని పొందవలసినదుండదో,

అట్టి శాశ్వత ఆత్మప్రాప్తిగాంచెనే సాయుజ్యసామ్రాజ్య
పదము అని ఆ విద్యార్థులు తమ్ము తెలిసిన అభిప్రాయ
ములు లోకములకు తెల్లడించెను

అట్లు భోగవిలాసములందు మునిగితేలిన భర్తృహరి
ఎప్పుడెప్పుడు నేను గంగాతీరమందలి యుపలశిలాతలపై నూను
చుండి బద్ధపద్మాసనస్థుండనై దృష్టిని అంతర్ముఖమొనర్చి ఓ
గౌరీనాథా! ఓ త్రిపురాంతకా! ఓ శంభో! ఓ త్రినేత్రా!
అని ఆ పరమ శివుని ఆ ఆత్మారాముని ఏకాగ్రచిత్తముతో
ధ్యానింతునో! అని తల్లడిల్లెను. ఈ ప్రకారముగ ఎందరో
రాజాధిరాజులు మహాసంపన్నులు అగర్భశ్రీమంతులు ఈ
ప్రాపంచిక సుఖములను ఈ ఇంద్రియార్థములను ఈ విషయ
భోగములను తనివితీర అనుభవించి అనుభవించి తుదకు
మింపడ ? పది వారిచే పూర్ణతృప్తిగాని పూర్ణసుఖమును
గాని యొందజాలక వానియన్నిటికి ఒక నమస్కారము పెట్టి
వైరాగ్యము నవలంబించి ఆత్మోన్ముఖులైరి ప్రాపంచిక
సుఖములు మృగతృష్ణవంటివి సుఖములు కావు ప్రతిబింబ
సుఖములే కాని బింబసుఖములు కావు రాజస సుఖములే
కాని సాత్త్విక సుఖములు కావు పరిణామమున విషతుల్యము లైన
అని పైకి మధురముగ కన్పించినను లోన దుఃఖములే కలిగి
యుండును

ఇట్లు నశ్వరమగు ప్రాపంచిక సుఖములు దుఃఖములైయుండగనున్న
ఎట్టి సుఖ శాశ్వతమగు ప్రపంచమునందలి మనము ? తమ తమ

ఇంద్రియములను అంతర్ముఖ మొనర్చి ఆత్మానందమునకై
తీవ్రతరయత్నము సలిపిన హృదయమందు మనమ్ము లయించినపుడు
దృశ్యములను మరచినపుడు జీవుడు బ్రహ్మమై ఆనందమును
అనుభవించుచున్నాడు. అట్టి ధ్యానాభ్యాసముచే మనుజుడు
అనిర్వచ్యమైన ఆత్మసుఖమును అనుభవించగలడు. అయితే
హృదయమందలి వస్తువని గట్టి బంధరాహిత్యమును గలుగ
జేయజాలదు. ధ్యానమందలి చైతన్యస్థితి సమాధిస్థితి
కావున బంధనము తొలగింపజేయగలదు. కావున మహాసి
యోగ వైరాగ్య విచారణాదులచేతను భక్తిజ్ఞానముల చేరదు
తన మనస్సును పవిత్రము మొనర్చి అతీతాత్ముడుగా
అధిష్ఠానమగు ఆత్మయందు లయింపజేసి అట్టి సమాధిస్థితి
యందు పరమానంద మనుభవించుచుండును. అదియే ఆత్మ
సుఖము బ్రహ్మానందము. అది త్రెంపులేనిది అంతులేనిది
అదియే జీవుని స్వస్వరూపము. అదియే జీవుని జన్మసాఫ-
ల్యమని సమర్థించుటకై శాస్త్రములు ప్రమాణముగ యున్నవి
కానలయును

చరిత్ర (History) లో అశోక చక్రవర్తిని గూర్చి
మనము వినుచుందుము. ప్రతి జీవుడు ఒక అశోకచక్రవర్తి
యను పరమ సత్యమును ఉపనిషత్తులు ఉద్ఘోషించుచున్నవి
దానిని అనుభవానికి తెచ్చుకొనినచో ఇక శోకము, దుఃఖము
క్లేశము ఆపదలు లవలేశమైనను జీవుని బాధింపనేరవు
మానవుడు శోకించవలదు అని గీతాచార్యుడు అర్జునకు

పతే పారలౌకిక గాది చి శోకసంవిగ్న మానసుడగు అర్జు
నునకు శాంతిని బ్రసాదించను గీతాబోధ అర్జునుని శోక
రహితుడుగా చేసినట్లుగా ఇక తక్కిన వారిని వల శోకరహి
తులుగా చేయకుండునా! బివ్వక చేయును ఆ బోధను
అందిన వారలును గీతాచార్యుల ఆప్తులగు
ప్రధులను శాంతాశ్రిత మొనర్చిన వారలును.

జీవులు శోకరహితమైన సచ్చిదానందాత్మను తమ
స్వయముండ యనుకొని యున్నప్పటికి పరితపించుచున్నారు.
కారణము అజ్ఞానమే యగుచు బ్రహ్మానందము తమ నిజ
స్వభావమను జ్ఞానము లేనివారుగనే యగుట భగవద్గీతలో
సందర్భమున జీవులు ఎందులకు శోకించుచున్నారు?
ప్రశ్నకు శ్రీకృష్ణ పరమాత్మ యిట్లు సమాధాన
మిచ్చెను.

> అజ్ఞానేనావృతం జ్ఞానం
> తేన ముహ్యన్తి జన్తవః

మేఘముచే సూర్యుడు కప్పబడినట్లు అజ్ఞానముచే
స్వస్వరూపమగు ఆత్మ కప్పబడుట వలన జీవులు దుఃఖము
పొందుచున్నారు. కావున వారు ఆ భయమునుండి కప్పు
తొలగు ఉపాయము విచారణచే వివేకముచే ఆ అజ్ఞాన
ము తొలగించుకొనుటయే యగును —

> జ్ఞానేన తు తదజ్ఞానం యేషాం నాశితమాత్మనః
> తేషామాదిత్యవజ్జ్ఞానం ప్రకాశయతి తత్పరమ్

ప్రాచీన శ్లోకః । ప్రథమముగ నా పాఠకుల మనోహరముగను శ్లోకపద్ధతమును అర్థము తెలుపగాని ఇదే ... కన శ్రీశంకరాచార్యులు అరోచ్యాన్ అని తర్కించి పరమును ప్రయోగించి ఓ జనుల రా! మీరు వాస్తవముగ శోక దగనివారు ... అని గ్రహించి మీరా వారు ప్రత్ కలు తేరు సంసార చక్రము నను సాక్షిత్వము గలిగియున్న నిత్య శుద్ధ బుద్ధముక్త ఆత్మయే మీరు మీరు దేహము కాదు మనస్సు కాదు దృశ్యవస్తువులు కాదు స్థూలము కాదు క్షేత్రజ్ఞుడగు ఆత్మయే మీరు అని ఘంటాపథముగ ఉద్బోధించెను ఈ బోధ సంసారదుఃఖపరితప్తులగు జనులపాలిటి కల్పవృక్షము వలె పనిచేయుచున్నది

తన శిష్యుని కన్నుల నీరు చూచు తగా విశేషానంద స్వామి వారికి ఈ క్రింది వాక్యములు వెడలెను పరమ ధైర్యము చేకూర్చుచున్నవి

> కిం నామ రోదిషి సఖే త్వయి సర్వశక్తిః
> ఆమంత్రయస్వ భగవన్ భగదం స్వరూపమ్
> త్రైలోక్యమేతదఖిలం తవపాదమూలే
> ఆత్మైవహి ప్రభవతి నజడః కదాచిత్

నాయనా ! ఎందుకు ఏడ్చుచున్నావు ? నీవు దుఃఖించ వలసినవాడవు కావు. నీయందు అనంతమైన శక్తి ఇమిడియున్నది నీ నిజస్వరూపమును గ్రహించి తెలిసికొని ఆత్మను ప్రకటిం

చుచు ఈ శ్లోకములున్నూ నీ పాదములచెంతనే యున్నది. వైశ్వర్యమగు ఆత్మయే నీవు కాని జడమగు దేహము నీవు కాదు

కాబట్టి జీవుడు దుఃఖరూపుడు కాడు ఆ లోక చక్రవర్తి ఆనంద సామ్రాజ్యమునకు అధిపతి ఆన నరుడ శ్శివోఽహమ్, శివోఽహమ్ అని ఎలుగెత్తి పాడిర సదాను తన స్వరూపమును మైమరచి సంసార వ్యామోహములో పడి అనాదికాలము నుండి ఆ ... అందుచేతనే ... పెట్టుకొని తన యాత్రను గడుపుచున్నాడు జీవుడు సుఖము జీవునకు సహజముకాదు అది ఆగంతుకము మధ్యలో వచ్చినది మన మనస్సులోనే (వివేకముచే) తొలగిపోవును దుఃఖము మనస్సువలన కలుగుచున్నది జీవుని స్వరూపము మనస్సు కాదు మనస్సునకు సాక్షియైన ఆత్మ కనుక దుఃఖము శోకము మనకు లేవన్నమాటే జీవుడు సుషుప్తిలో మనస్సు లయించుటచే అవిచ్ఛిన్నమైన సుఖమును జీవుడనుభవించుచున్నాడు కదా సుషుప్తి అవస్థలోనే అంత ఆనందమును అనుభవించుచుండ ఇక చైతన్యరూపమగు సమాధిస్థితియందు ఎంత ఆనందమును జీవుడనుభవించును !

కాబట్టి ప్రతి జీవియు తాను మనస్సునకు అతీతమైన ఆత్మనే యని నిరంతరము భావించ యత్నించుటకు శోకమును పాఱద్రోలి అశోక స్వరూపుడై నిలుచుటకు జీవితమున వర కేమిగలదో అప్పటికప్పుడు గ నొసబ్బుకొనవలెను

సామాన్యముగ జనులు విషయభోగము లనుభవించి అంతట పొందిన సుఖము ఆనందము లేక మహానందమని యనుకొన్నారు. ఇంద్రియార్థములగు శబ్ద స్పర్శ రూప రసగంధముల ననుభవించి అవియే జీవితపరమావధిగ తలంచి తృప్తి నొందు చున్నారు. కాని వాస్తవముగ వ్యక్తికి కావలసినది చింత లేనిదైన ప్రతిదిన సుఖము కాక బ్రహ్మానందముకాని విషయానందము కాదు. ప్రతిదినమును ఎంత గొప్పగా గడుపుచున్నను దానికి విలువలేదు. స్వప్నమందలి రాజ్య సుఖము మేలుకొనిన పిదప ఎందుకును పనికిరాకయుండును గదా!

వాస్తవముగ జీవు డనుభవించు భోగములు భోగము లేనా అను విషయము విచారింపవలసియున్నది. ప్రాపంచిక విషయసుఖములకై పగలనక రాత్రనక అదేపనిగ జీవుడు పరుగిడుచున్నాడో వాటి వాస్తవ తత్త్వమును ఒకింత పరి శోధింపవలసియున్నది. దృష్టాంతమునకు ఒకనికి ఆకలి చేయుచున్నపుడు ఆ ఆకలికి తట్టుకొనలేక ఆతడు అన్నమును భుజించి పరమానందపడుచున్నాడు. ఆ అన్నమును ఆ పిండి వంటలను ఆ ఫలాహారములను ఎంతగానో మ్రింగుచున్నాడు. గొప్ప భోగము ననుభవించితినని సంతుష్టి పడుచున్నాడు. ఇది వాస్తవముగ భోగమేనా? విచారించిచూచినచో ఆకలి అనునది ఒక వ్యాధి. ఏ వ్యాధి అయినను కొంతకాలము వచ్చి మరల పోవుచుండును. కాని ఆకలి అను వ్యాధి జీవితపర్యంతము

ప్రాణము విడిచిపెట్టదు. అట్లే వ్యాధులు ఎప్పుడో ఒక
పర్యాయము వచ్చును. కాని ఆకలివ్యాధి రోజుకు మూడు
సార్లు వచ్చుచుండును. ఆ వ్యాధి వచ్చినపుడు దానికి అన్నము
అను ఔషధము కొరకు వ్యాధిని తొలగించుకొనవలయును.
శ్రీశంకరాచార్యులవారుకూడ ఆకలిని ఒకానొక రోగముగను,
భోజనమును తన్నివారణౌషధముగను సాధన పంచకములో
వర్ణించి యున్నారు—

క్షుద్వ్యాధిశ్చ చికిత్స్యతాం
ప్రతిదినం భిక్షౌషధం భుజ్యతామ్

కాబట్టి భోజన మనునది వాస్తవముగ క్షుత్ (ఆకలి) రోగ
నివారణమునకే కాగలదు. అట్లే దాహము కలిగినవాడు
నీటినో పాలనో ఇతర పానీయములనో సేవించి పరమానంద
పడుచున్నాడు. ఇచట జరిగినదేమన రోగనివారణమే. దాహ
మను రోగమును పోగొట్టుకొనుటకు పానీయమను ఔషధ
మును సేవించెను. అట్లే కామ మనునది ఒక రోగము. అది
మనుష్యుని ఆక్రమించినపుడు శృంగారచేష్టయను ఔషధమును సేవించి
రోగమును చల్లార్చుకొనుచుండును. ఈ ప్రకారముగ ఆయా
రోగనివారణ కృత్యములు భోగములుగ చలామణి యగు
చున్నవి. వాస్తవముగ అవి భోగములుకావు. రోగ నివృత్తి
కార్యములే యగును. జనులు తాము భోగముల ననుభవించు
చున్నామని సంతృప్తి చెందుచున్నారేగాని వారు వాస్తవముగ
గావించునది రోగనివారణ కార్యములే.

ఈ రహస్యమును భర్తృహరి గమనించినవాడై —
రోగ శాంతికర కృత్యముల భోగమనుచు తెల్పెనే!

అని తన వైరాగ్య శతకమున లోకమును నిలదీసి ప్రశ్నించెను వారి గంభీర భావములు ఈ క్రింది శ్లోకమున చక్కగ ప్రస్ఫురించుచున్నది

తృష్ణా శుష్యత్యాస్యే పిబతి సలిలం శీతమధురం
క్షుధార్తశ్శాల్యన్నం కబళయతి మాంసాది కలితమ్
ప్రదీప్తే కామాగ్నౌ సుదృఢతర మాలింగతి వధూం
ప్రతీకారం వ్యాధేస్సుఖమితి విపర్యస్యతి జనః

దప్పికచే నోరెండినపుడు మనుజుడు చల్లని మంచి నీరు త్రాగును. ఆకలి కలిగినపుడు మంచి భోజన మారగించును కామాగ్ని ప్రజ్వలించినపుడు శృంగారచేష్టలను గావించును. ఈ ప్రకారముగ రోగమును నివారించుకొనుచు దానిని భోగముగ తలంచి పొరబడుచున్నారే జనులు!

కాబట్టి చంచల సుఖములను గొప్పగా తలంచరాదు రోగనివారణ కృత్యములను భోగములుగ భావించరాదు విషయ సుఖములను జీవిత పరమావధిగ నెంచరాదు. అసలైన సుఖము ఆత్మయందే కలదు బ్రహ్మమందే కలదు బాహ్య పదార్థములందు లేక ఉన్నదని తలంచి మోసపోరాదు మహానుభావులు ప్రాపంచిక సుఖముల అనుభవించి అనుభ

వంటి చివరికి పశ్చాత్తాపపడి పరిపూర్ణ సుఖము బయటలేదని గ్రహించినవారై అంతర్ముఖత్వమును పొందిరి

యో౽న్తస్సుఖో౽న్తరారామ
స్తథాన్తర్జ్యోతిరేవ యః

అని గీతాచార్యులు సెలవిచ్చినట్లు పరిపూర్ణ ఆనంద సుఖము లోపల ఆత్మయందే కలదు కావున విద్యాగురువారు వినయ యోగమునందై ఆత్మలు బాధల బాహ్య విషయానుభవము నందే కాలము గడపక శాశ్వత సుఖము ఆత్మయందే బ్రహ్మానందమునందే కలదని గ్రహించి ఆత్మధ్యానపరులై బ్రహ్మానంద మనుభవించవలయును ఏలయనిన ఇదియే అన్నిటి కంటెను గొప్పలాభము.

2 గొప్ప లాభము

ప్రతి జీవుడు లాభమునే కోరుకొనును నష్టమును కాదు సుఖమునే కోరుచుండును, దుఃఖమును కాదు. వర్తకుడ వ్యాపారములో గాని ఉద్యోగములో గాని ధాన్యమును కొలుచునప్పుడ లాభం అని మొదలు పెట్టుకొని ఒకటి అని అనడు. అట్లే ఆయువరకు కొలిచి తరువాత ఆయున్నాకటి అని అనుకొని ఏక అని అనడు (ప్రతిపదమునకు పద్యాసేవా యుక్తి) జీవునియొక్క ప్రధానమగు తనకు లాభమే కలుగవలెననియు ఏమియు నష్టము కలుగకూడదనియు కాంక్షించుచున్నట్లు కన్పడుచున్నది. కా

అన్ని లోకములలోను గొప్పలోక మేదియో అతనికి తెలియ నున్నది అల్ప లోకముతోనే అతడు సంతుష్టిపడుచున్నాడు

ప్రపంచవస్తువులు ఎన్ని ఉన్నను అవి గొప్ప లోకము కానేరవు ఏలయనగా అవియన్నియు కాల గర్భమున నశించిపోవును. ఇంద్రపదవి చంద్రపదము బ్రహ్మాండ పదవికూడ పరమార్థ దృష్టితో చూచినచో అల్పమైనవే ఏలయనిన అవియన్నియు కాలక్రమమున నశించిపోవునవే కాలముచే గ్రసింపబడని పదార్థము ప్రపంచమున లేనేలేదు

ఓనాయనా వ్యక్తి ఒక మహానగరమున ప్రవేశించి దాని సౌందర్యమునకు రమణీయత్వమునకు ముగ్ధుడై ఆహా! ఈ పట్టణ మెంత శోభాయమానముగ నున్నది! దాని ఏ త గొప్పవారలై యున్నారు! రాజభవన మెంత మనోహర ముగ నున్నది! —అని ఈ ప్రకారముగ స్తోత్రము చేయు చుండగా ఆ వాక్యములను విని ఒక సాధువుగారు ఈ మహానగరమంతయు కాలక్రమమున ఏ కాలమునందో కరాళవదనమునకు గ్రసింపబడిపోవుచున్నదో అట్టి కాలము నకు నమస్కారము! అని పలికెను—

సారమ్యా నగరీ మహాన్ స నృపతిః సామంతచక్రం
చ తత్
పార్శ్వే తస్య చ సా విదగ్ధ పరిషత్తాశ్చంద్రబింబాననాః

ఉద్వృత్తస్స చ రాజపుత్ర నివహస్తే వన్దినస్తాః కథాః
సర్వం యస్య వశాదగాత్ స్మృతిపథం కాలాయ తస్మై
నమః

కాబట్టి అశాశ్వతములైనవి ఎంత గొప్పగా కనిపించినను అవి అల్పమైనవే యగును. ప్రపంచమున శాశ్వతమైనది ఒక్క పరమాత్మయే. కావున అదియే అన్నిటికంటెను గొప్ప వస్తువు. ఆత్మను ప్రాప్తించుటయే అన్నిటికంటెను గొప్ప లాభము. అదియే గొప్ప ఐశ్వర్యము.

గీతాచార్యుడు అర్జునకు బోధించుచు ఓ ధనంజయా! సర్వజీవులయొక్క బాహ్యాభ్యంతరములందు వెలుగు సచ్చిదానంద పరమాత్మయే అన్ని లాభములకంటెను గొప్ప లాభము. దానిని పొందినచో ఇక మనుజుడు ఏ యితర లాభమును వాంఛించడు. అట్టి ఆత్మస్థితియందున్నవాడు ఎంతటి ఘోరవిపత్తు సంభవించినను లేశమైనను చలింపడు.

యం లబ్ధ్వా చాపరం లాభం మన్యతే నాధికం తతః।
యస్మిన్ స్థితో న దుఃఖేన గురుణాపి విచాల్యతే

అని సెలవిచ్చెను. కాబట్టి దైవదృష్టియందు ఆత్మ యొకటయే సర్వోత్తమలాభమని స్పష్టపడుచున్నది. అట్టిచో అద్దానికొఱకై ఏల యత్నము సలుపరాదు? సామాన్యలాభముల కొఱకై జీవితమంతయు ధారపోసి కర్మరాశిని పెంచుకొనుచు జనన

ము స్వర్గమునకు రికల్పాని నానా పూరిలు అను
భవించుచుంట కంటె అధిక్యమైన బాధమైన పగలు నిత్యము బంధ
బంధరాహిత్యమును యొసంగు శ్రేయస్కరము కదా!

ప్రపంచ వస్తువుల విలువకు పరమాత్మయొక్క విలు
వకు పోలికలేదు. ప్రపంచపదార్థములు ఎంత విలువైనవి అయి
యున్నప్పటికిని నేలరాని వ్యక్తితో సాటిరావు. భగవం
తుడు శ్రీకృష్ణతులాభారమందు ఒక్క తులసీదళము సువర్ణ
రత్న వైడూర్యాదులన్నిటికంటె అధికమైనదిగ తేలలేదా?
కాబట్టి ప్రపంచ వస్తువేదియు ఆత్మతో సమానము కాజాలదు.
అవి యన్నియు ఎంత గొప్పవైనను నశ్వరములగుటచేత క్షుద్ర
ములే యగును. అవిపోయిన వానివెంట పరుగిడుట గాని జ్ఞాని
కాదు.

పరాచః కామాననుయన్తి బాలా
స్తేమృత్యోర్యన్తి వితతస్య పాశమ్
అథ ధీరా అమృతత్వం విదిత్వా
ధ్రువమధ్రువేష్విహ న ప్రార్థయన్తే

అని కఠోపనిషత్తునందు యమధర్మరాజు నచికేతునకు బోధి
చిన చందమున బాలురే (అజ్ఞానులే) కామములను విషయ
భోగములవెంట పరుగెత్తి తుదకు మృత్యువుచేతనుండు
ప్రపంచపాశమునకు చిక్కుకొనుచున్నారు. ధీరులగు జ్ఞానులు
శాశ్వతమగు పరమాత్మను తెలిసికొని దానినే ఆశ్ర

పించుటకు కాని అశాశ్వతములగు ప్రాపంచిక దృశ్య పదార్థములను గాదు

కావున లాభములలోకెల్ల ప్రతివారును అన్నిటికంటె గొప్ప లాభమేదియో శాస్త్రసమ్మతముగా తెలిసికొని మరియలాభములు అత్మసమర్పణమే అన్వేషించి ఆత్మప్రాప్తిచే జీవితమును ధన్యమొనర్చుకొన వలెను

ప్రపంచములో ఎన్నియో సుఖములు లాభములు కలవు కాని అవి యన్నియు శరీరమునందున్నంతవరకే అవి దేహముతో సంబంధము కలిగియున్నవి కావున దేహవియోగముచే వాని వియోగమున్ను లభించుచున్నది. విజ్ఞుడగువాడు క్షణికసుఖములను తాత్కాలిక లాభములను ఆశింపడు శాశ్వత సౌఖ్యమునే అతడు కోరును అనంత పరమార్థ లాభమునే అతడు కాంక్షించును

యోగవాసిష్ఠమందు నిర్వాణప్రకరణమున ఒకానొక విద్యాధరుని గూర్చిన గాథ కలదు ఒక విద్యాధరుడు వేల కొలది సంవత్సరములు రాజ్యమును పరిపాలించి తుట్టతుదకు ఈ ప్రకారముగ తన అనుభవమును వెల్లడించెను

ఈ ప్రాపంచిక విషయభోగములన్నిటిని ఇంద్రియ సుఖములన్నిటిని, ఒక సంవత్సరముకాదు రెండు సంవత్సర ములుకాదు వేలకొలది సంవత్సరములు అనుభవించితిని

3)

కీటకాది బ్రహ్మపర్యంతముగల ఈ సకలాయమునకును లభించిన
అనుభోగింపబడిన దాని తృప్తి కలుగలేదు ఇంతవరకు అనుభ-
వించవలెనను నా ఆశ పెరిగిపోవుచున్నది అనేకకాలము
సామ్రాజ్యమునంతను పరిపాలించినను శత్రువులన్నిటిని పరి-
మార్చినను అపూర్వమైన వస్తువును జూచిన నేను చూడలేదు
రకరకముల చిత్రలేఖనల పరములను బొందినను ముల్లోకము-
లను ఏకఛత్రముగ పరిపాలించినవారినికూడ చివరకు బాధలలో
కలిసిపోయిరి కావున ఏది శాశ్వతమో అట్టి పదార్థమునే
నేను పొందవలయును దేనిని పొందినచో ఇక పొందదగిన
వస్తువేదియు మిగిలియుండదో దేనిని తెలిసికొనినచో ఇక
తెలిసికొనవలసిన వస్తువేదియు శేషించియుండదో అట్టి ఆత్మను
గూర్చియే ప్రయత్నపూర్వకముగ నేను అన్వేషించవలెను

ఎన్ని కష్టములకోర్చినను, ఎన్ని ప్రయాణముల చేసి
నానామైనను ఆత్మనే తెలిసి పొందవలెను అట్టి ఆత్మనే
జీవన్ముక్తులుగా అతడు సాక్షాత్కరించుకొనవలెను

విద్యార్థులు ఈ శాస్త్రములు ముముక్షువులకు శిరో-
ధార్యములు అవశ్యమాచరణీయములు ఎన్ని వేల సంవత్సర-
ములు రాజ్యమును పరిపాలించి ఎన్ని సుఖములు అనుభ-
వించి అనుభవించి తుదకు వానిలో సారము లేదనియు శాశ్వ-
తమైనది శాశ్వత సచ్చిదానంద పరమాత్మయేయనియు
అతడు చెప్పిన వాక్యములు ఎంతయో విలువగలిగినవై

న్నవి కావున అన్ని లాభములకు నీ గొప్పలాభము పర
మ లాభమేయని స్పష్టపడుచున్నది

పూజ చేయునపుడు ఈ క్రింది శ్లోకమును జపించు
చుచుండును:—

లాభస్తేషాం జయస్తేషాం కుతస్తేషాం పరాభవః
యేషామిందీవరశ్యామో హృదయస్థో జనార్దనః

ఎవరి యొక్క హృదయకమలమందు జనార్దనుడగు మహా
ప్రభువుండునో వారికి లాభము జయము
ప్రాప్తించును భగవంతునియందు మనస్సు నిల్చిన
చో శ్రీకృష్ణుని పరమలాభము దైవలాభమునకు మించిన
ది ఈ ప్రపంచమున మరేది కలదు! సంజయులవారు
సాధించి సమాప్తము చేయుచు ఒక్క శ్లోకములో గీతా
మునందలి ఇద్దరి ధర్మమును తెలియజేసిరి:—

యత్ర యోగీశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః
తత్ర శ్రీర్విజయో భూతిర్ధ్రువా నీతిర్మతిర్మమ

యోగీశ్వరుడగు శ్రీకృష్ణపరమాత్మయొక్క యుని
దునో ఎవరు భక్తుడగు అర్జునునియొక్క యుని సంగ
నో అచట ఐశ్వర్యము విజయము సంపదలు నీతి
లను ధియున్నయా వచ్చిచేరును కావున భగవత్కృప
ను అన్ని సంపదలను అన్ని ఐశ్వర్యములను మూలమై
న్నది

ఒక భక్తుడు తన మనస్సును ఈ ప్రకారముగ సంబో
ధించుచున్నాడు:—

చేతశ్చంచలతాం విహాయ పురతః సంధాయ కోటిద్వయమ్
తత్రైకత్ర నిధేహి సర్వవిషయానన్యత్ర చ శ్రీపతిమ్
విశ్రాన్తిర్హితమప్యహో క్వను తయోర్మధ్యే తదాలోచ్య
తామ్
యుక్త్యా వానుభవేన యత్ర పరమానందశ్చ తత్సేవ్య
తామ్

ఓ మనస్సా! నీవు నీచపలత్వమును విడనాడి ఒక త్రాసును
తెచ్చి అందలి ఒక పళ్ళెమునందు ప్రపంచములోగల సమస్త
విషయములను పెట్టుము మఱియొక పళ్ళెమునందు పరమాత్మను
పెట్టి చూడుము. ఏది బరువుగానుండునో ఏది చాలగలిగి
యుండునో ఏది అతిలలిత ఆనందము నొసంగునో దేనియందు
పరిపూర్ణ విశ్రాంతి నీకు లభించునో దానిని నీవు యుక్తి
చేతను స్వానుభవముచేతను బాగుగ తెలిసికొని అట్టి ఆనంద
ప్రదమగు పరమాత్మనే ఆశ్రయించి దన్యను గడతేర్చుకొనుము

కావుననే బుధులు ఒకింతవివేకము నాశ్రయించి ప్రపంచ
ములో సారభూతమైన వస్తు వెయ్యదియో చక్కగ గ్రహించి
అన్నిలాభములకంటె గొప్పలాభ మేదియో మహాత్ముల
మూలమున తెలిసికొని, శాస్త్రవాక్యములచే అర్థమును పరి
శోధించి స్వానుభవముచే అర్థానిని దృఢపరచుకొని
అట్టి అత్యుత్తమ పరమార్థ లాభమునే పొంది బ్రహ్మానందమున

టి లాభమేమి. అట్టి బ్రహ్మానందమే ప్రపంచములో అన్నిటి కంటెను చాల విలువైన వస్తువు.

ఇండ్లలో విలువైన వస్తువులను ఎవరును బయట నుంచరు. డబ్బు, ఆభరణములు మొదలైన విలువగల వస్తువులను లోపల ఇనుపపెట్టెయందు భద్రపఱచుదురు. కుండలు చట్లు మొదలైన విలువలేని వాటిని బయట ఉంచుదురు. సముద్రములోన విలువైన రత్నములు ఉండును. సముద్రము బయట నత్తగుల్లలు మొదలైనవి ఉండును. అట్లే దేహము లోను పంచకోశాతీతమున మహా విలువగల ఆత్మ వెలయుచున్నది. దేహము బయట నశ్వరములగు నామరూపములు గలవాని నశ్వరములని కనుక మహాత్ములు బాహ్యదృశ్య వస్తువులమొదల విరాగముగలిగి అంతర్ముఖులై లోపలగల పరమాత్మయందు మనస్సును కేంద్రీకరించి ఆత్మానందము బడసి ధన్యులగుచున్నారు.

ఆత్మ విలువైన వస్తువగుటవలననే ఆత్మాని ప్రాప్తి కొఱకై కొందరు రాజ్యములనుగూడ తృణప్రాయముగ త్యజించి వే ళ్ళియున్నారు. అలనాడు సిద్ధార్థుడు, భర్తృహరి, అరిష్టనేమి మొదలైన మహారాజులు రాజ్యములను త్యజించిరి. గొప్ప సామ్రాజ్యము ను సహితము తృణములో వదలివైచి వైరాగ్యమునకేగి మన స్సును అంతర్ముఖమొనర్చి ధ్యాననిరతులైరి. రాజ్యసుఖమే అన్నిసుఖములకంటె గొప్పదైనచో, అదియే అన్ని లాభముల కంటె గొప్పలాభమైనచో వారు దానినే అంటిపెట్టుకొని

యుండెడివారు. వారు దానిని త్యజించివేయుటలోని ఔద్ధ
త్యము దానికంటె గొప్పవస్తువును అన్వేషించుటయే
యగును. తెలివిగలవారు వృథాగా ఒక వస్తువును పోగొట్టు
కొనరు. దానికంటె విలువైన వస్తువు మఱియొకటి తప్ప
దను తెలిసినా లభించినప్పుడే వారు దాని త్యాగమొనర్చివేయు
దురు. గీతలో శ్రీకృష్ణపరమాత్మ 'ఓ అర్జునా! అన్ని లాభ
ములకంటె గొప్పలాభము ఆత్మలాభమే.' దానిని తెలిసికొని
యుండెడు శరణనే విజ్ఞులగువారు ప్రపంచములోని తారా
పారములను చక్కగ వివేచించి వారకుదాన ఆత్మనే గ్రహించి
అనాత్మ వస్తువులకు నామరూపములందు వ్యామోహమును
తొలగించివేయుదురు.

పూర్వము పాండవులకు కౌరవులకు యుద్ధము ప్రారం
భము కానున్న సందర్భమున ఒకరోజున అర్జునుడు, దుర్యో
ధనుడు సహాయము మార్థించుటకై ఒకే సమయమున
శ్రీకృష్ణుని యొక్క ద్వారకకు అరుగుకొని వచ్చియుండుటచే
నిద్రాభంగము కలుగజేయరాదని తలంచి దుర్యోధనుడు
శ్రీకృష్ణుని శిరస్సువద్ద అర్జునుడు పాదముల చెంత ఆసీనులై
యుండిరి. శ్రీకృష్ణుడు లేచి కూర్చొని మొదట పాదముల
యొద్దయున్న అర్జునునిచూచి అర్జునా! ఏల వచ్చితివని
ప్రశ్నించెను. యుద్ధమున మీ సహాయమును అర్థించుటకై
వచ్చితినని అర్జునుడు పలికెను. అంతట శ్రీకృష్ణుడు నేను
కావలెనా నా సైన్యము కావలెనా? ఏదియో ఒకటి కోరు

కోరుమని చెప్పగా పాండవమధ్యముడు కృష్ణునే కోరుకొను చుండెను. తిరిగిరాగా దుర్యోధనుడు కావలెనంత దుర్యోధనా! ఏల వచ్చితివని ప్రశ్నించగ నీకా సహాయము కొఱకని బదులు చెప్పగా శ్రీకృష్ణుడు నా సైన్యమును తీసుకొందువా అని యడుగ మహానందముగ నతడు సమ్మతించెను. సైన్య మాత్రిని అర్జునుడు కోరలేదు. అవస్వరూపమును దుర్యోధనుడు గైకొనెను దుర్యోధనుడు సైన్యబలము తీసుకొని వెళ్లెను అర్జునుడు శ్రీకృష్ణుని స్వీకరించి వెళ్లెను తుదకు విజయ మెవరిని వరించినదో చరిత్రయే స్పష్టముగ తెల్పు చున్నది. శాశ్వత జ్ఞానగుణాలు ప్రపంచములో సారభూతమైన ఆత్మనే పొందుటకు ప్రయత్నించవలెనుగాని అనాత్మవస్తు సంపాదనమునందు కాలమును వ్యర్థము చేయరాదు

సున్నలు ఎన్ని యున్నను వానిప్రక్కన ఒకటి అనునది లేనిచో వాటికి విలువ యుండునా ? ఆట్లే కాలగర్భమున అతిరించిపోవు వరియు ప్రకృతి అధీనములును, కాలచక్ర గర్భములందు తగులొన్న గిరగిర తిరుగుచున్నదియునగు ప్రపంచిక దృశ్యపదార్థములకు ఏమాత్రము విలువలేదు చైతన్యమగు ఆత్మయే విలువైన వస్తువు దాని సాన్నిధ్య మందే ఈ ప్రకృతి కదలుచున్నది కదలుచున్నది కనుకనే బ్రహ్మానందరసాస్వాదనయోగ్యమనందు ఆత్మా వా అరే ద్రష్టవ్యః శ్రోతవ్యః మన్తవ్యః నిదిధ్యాసితవ్యః ఆత్మనే చూడవలెను,

వినవలెను మననము చేయవలెను నిదిధ్యాసనము చేయవలెను అని అసందిగ్ధముగ చెప్పబడినది.

ఈ ప్రకారముగ ఈ ప్రపంచమున నానా విలువైన వస్తువు ఆత్మయేయని బ్రహ్మమేయని స్పష్టమగుటచే ముముక్షువు లజ్ఞాననివారణ ప్రయత్నముచే తమ హృదయమందు ధ్యానించి సాక్షాత్కరించగా నట్టి దివ్యానుభూతిచే పరమానందమయులై వర్తించవలెను. హృదయమున ఆత్మదీపమును జ్ఞానజ్యోతిని వెలిగించవలయును.

3 ఆనంద జ్యోతి

దీపమునకు ఒక మహత్తర శక్తి గలదు. ఆ శక్తి ప్రపంచములోని మరి ఏ ఇతర పదార్థమునకును లేదు. అంధకారమును పలాయనము చేయుటయే ఆ శక్తి. చీకటిని పోగొట్ట గల అపూర్వమైన సామర్థ్యము ఏ వస్తువునకు కలదు! కనుకనే దీపమును జనులు పూజించుచున్నారు. దీపమునకు నమస్కరించుచున్నారు. దీపమునకు ప్రదక్షిణములు సల్పుచున్నారు. దీపమును వెలిగించి పండుగలను జరుపుకొనుచున్నారు. దీపమునకు ఎంత ప్రాముఖ్యత కలదు. కనుకనే ఏ పుణ్యకార్యము ప్రారంభించినను ముందుగా దీపమును వెలిగించియే తీరవలెను. దీపారాధన చేయక ఏ పూజాకార్యమును ఉపక్రమింపబడదు.

దీపమునకు మరియొక విశేషము కలదు. సదా ఊర్ధ్వదృష్టి కలిగియుండుటయే ఆ విశేషము. ఆ ఊర్ధ్వ దృష్టి

దానిని తెలిసికొను ఏకాగ్రత దీపము వెలిగించినను జ్ఞాన దృష్టి వచ్చునని శ్రీమద్ భగవ[illegible]టి ఋషులారా! ఊర్ధ్వదృష్టి జ్ఞానదృష్టి దైవదృష్టి కలిగియుందురు. అధోదృష్టిని అజ్ఞాన దృష్టిని మానవదృష్టిని పామరులందు ఆ దీపము బోధించు చున్నది

ఈ ప్రకారముగ ఋషులును నారదాదులును ఊర్ధ్వ దృష్టిని కలిగియుండుటయును నేను అనుభవ గోచరముగ సాక్షాత్కరించుకొనుటచే దీపమునకు పూర్ణాకారము వచ్చిన పిదప దీపములోని మానవుడు ప్రకాశించుచున్న దీపంబు పాతముచే. అజ్ఞానమను చీకటిని పోగొట్టుట మానవదృష్టిని విశ దారుట ఇదియే దివ్యగుణములు చెప్పబడినవి ఇక మానవుడు మానవుడుగా మరుగడు మాధవుడుగా పరిణమించును. దీపజ్యోతివలె పూర్ణత్వము నొందును. దివ్యప్రకాశముచు నలుదైవుల వెదజల్లును

అయితే దీపము బయట చీకటిని పోగొట్టగలదేగాని లోని చీకటిని (అజ్ఞానమును) పోగొట్టలేదు. అజ్ఞానమను గాఢాంధకారము మనలలో కోట్లకొలది జన్మలనుండియు హృదయమందు పేరుకొని గట్టిపడియున్నది. దాని వలనమనము అనేక బాధలను ధరింపరాని ముఖము సంసారయాతనలు కలుగుచున్నవి. ఆత్మజ్ఞానమును సంపాదించి ఆ లోని చీకటిని తొలగించుకొనవలయున్నది

అంతనేయులు లంకాపట్టణమును కాల్చివైచినపుడు అర్ధరాత్రి దాకయుండెను అగ్నిజ్వాలలచే వట్టపగలుగా వెలుగొందెను రావణుని హృదయము కందలి చీకటి మాత్రము పోలేదు. కాల గాను అది బయటి చీకటి కంటె దారుణమైనది. ఆ చీకటి దేశాభిమానమను ఆ చీకటి. ఆ చీకటి పోగొట్టుకొనలేక రావణుడు చేతనే రావణుని అధోగతి సంభవించినది

తాతో బ్రహ్మకులే జగద్ధనపతిర్భ్రాతా కుంభకర్ణానుజః
పుత్రః శక్రజితః స్వయం దశశిరః పూర్ణాధునా వింశతిః
స్వైత్యః రామచరో రథాశ్వభజయా మధ్యే సముద్రం గృహం
సర్వం విస్ఫురితం తథైవ విధినా దైవే బలే దుర్బలే

బ్రహ్మదేవుని ప్రపౌత్రుండు జన్మించినను కుబేరుని అన్నగా గలిగియున్నను కుంభకర్ణుని బలశాలి తమ్ముడుగా నున్నను ఇంద్రుని జయించి ప్రతిభాశాలియైన ఇంద్రజిత్తు కుమారుడుగా నుండినను పది తలలు ఇరువది చేతులు గలిగి యున్నను ఆకాశగమనాది సద్గుణా ప్రతిభలున్నను దుర్భేద్య మైన లంకాపట్టణమునకు అధిపతియైయుండియు గొప్ప గొప్ప రథములు గుఱ్ఱములు అస్త్రశస్త్రములు గలిగియున్నను చిత్తశుద్ధి లేక కామమునకు లోనై సీతాదేవిని అపహరించి సర్వనాశనము చేసెను, రావణుడు మహాపరాక్రమశాలి రామునకు పరాజయము చేతను. రామాదులకు హృదయమున ప్రేమ

మెఱుంగినందుచేతను లోని చీకటిని పోగొట్టుకొనఁజాలనందుచేతను
రావణుఁడు తన అవివేకము నిక్క మెఱుఁగకొనెను

కాబట్టి అజ్ఞానమును పోఁగొట్టగలిగిన శాస్త్రోక్తలగల
జ్ఞానజ్యోతి మానవునకు అవశ్యకమై యున్నది బాహ్యదీపము
అట్టి జ్ఞానజ్యోతికి ప్రతీకమాత్రమే అయియున్నది బాహ్య
దీపమును వెలిగించి అంతటితో సరిపెట్టుకొందరాదు జీవి
తమునొక్క ప్రధానలక్ష్యము హృదయమందున జ్ఞానదీపమును
వెలిగించుటయే యగును. అట్లు వెలిగించుటయే వాస్తవమగు
దీపావళి కాగలదు ఇక అజ్ఞాన దీపమును ఆనంద జ్యోతిని
యెట్లు వెలిగి చవలెనో వెలిగించు పద్ధతి యేదియో తెలిసి
కొందము

దీపమును వెలిగించుటకు నాలుగు వస్తువు లవసర
ముతైయున్నవి అవి ప్రమిద నూనె వత్తి అగ్గిపెట్టె. కూరాలి
గింటితో వడి లేకున్నను దీపము వెలుగదు అట్లే వైరాగ్య
మను ప్రమిద భక్తియను నూనె చిత్తైకాగ్రతియను వత్తి
తత్త్వవిచారణయను అగ్గిపెట్టె యున్నచో జ్ఞానమను దీపము
చక్కగ వెలిగి అజ్ఞానమను అంధకారమును పటాపంచలు చేయ
కేయగలదు సామాన్యదీపము నిలుచుటకు ప్రమిదె యెట్లు
మూలాధారమైయున్నదో అట్లే జ్ఞానదీపము వెలుగుటకు
వైరాగ్యమనునది మూలాధారమైయున్నది. మన్నె పవిత
మైన వైరాగ్యభావనలేక ప్రాపంచిక విషయభోగములపై

అత్యాత్మికముగ వరుసగ పోవుచున్నచో అది దైవము నెట్లు నిలకడ కలిగియుండగలదు ?

భోగైశ్వర్య ప్రసక్తానాం తయాపహృత చేతసాం
వ్యవసాయాత్మికా బుద్ధిస్సమాధౌ న విధీయతే

భోగైశ్వర్యములందు ఆసక్తిగలిగి వానిచే అపహృత మనస్సు గలవారికి వ్యవసాయాత్మకమగు ఏకాగ్రత కుదురనేరదని గీతాచార్యుడు ఘంటాపథముగ చెప్పియున్నాడు.

శాస్త్ర జ్ఞానదీపము చక్కగ వెలుగుటకు వైరాగ్యాది సాధన సామగ్రిని మనము కష్టపడి సంపాదించుకొనవలెను. ప్రమిదలో దీపము వెలుగుచున్నను ద్వారములుండగా కిటికీలగుండా గాలి జోరుగ వీచినచో అది ఆరిపోవుటకు అవకాశమున్నట్లును దీపమును సంరక్షించుకొనదలచినవారు ఆయా ద్వారములను మూసివేయునట్లును జ్ఞానదీపమును సంపాదించుకొనినవారు ఇంద్రియములగుండా విషయవాయువులు లోనికి ప్రవేశించకుండ యథాశక్తి జాగరూకులై యుండవలెను. లేకున్న ఎంతో ప్రయాసతో సంపాదించిన జ్ఞానము క్రమక్రమముగా అదృశ్యమైపోగలదు. ఈ విషయమును శ్రీకృష్ణ పరమాత్మ గీతయందలి స్థితప్రజ్ఞ లక్షణములను వివరించునపుడు స్పష్టముగా పేర్కొనియుండెను.

ఈ ప్రకారముగ జ్ఞానదీపమును వెలిగించుటయే గాక స్థిరముగ దీపమును ఆర్పకుండ సమాధి క్రమము పరిజ్ఞానము

లేక దృశ్యప్రపంచమే సత్యమనుకొని అజ్ఞానసముద్రమున మునకలిడుచుండు జనులు పరిపూర్ణ శాంతిసుఖములను బడయ వలెనన్న ఏనాటికైనను జ్ఞానజ్యోతిని వెలిగించవలెను

తమసో మా జ్యోతిర్గమయ

తమస్సు (చీకటి) నుండి జ్యోతిలోనికి నన్ను తీసుకొని పొమ్ము అను ప్రార్థనయొక్క అంతర్యమిదియే. ఎన్ని కోట్ల జన్మలయందియో జ్ఞానగంధ మేమాత్రము లేక ఈ జననమరణ ప్రవాహమునబడి ఈ ఘోరసంసృతియందుబడి మతిలో చిక్కుకొనిన పురుషుడు నానాయాతనలు పొందుచు చీకటిలో కొట్టుమిట్టాడుచుండు జీవుడు ఈ మానవ జీవితమందు ఆత్మ ప్రకాశములో ప్రకాశించి పూర్ణసుఖమును బడయుట [illegible] శరణము. ఇక మనకు సంసృతికి భరతవాక్యము పలుకుట భాగ్యమైయున్నది

కావున బయటి చీకటి పోవుటకై దీపమును వెలిగించు విధముగ లోని చీకటి (అజ్ఞానమును) పోగొట్టుటకై జ్ఞానదీపమును వెలిగించవలెను. ఎంతకాలమునుండియో హృదయ క్షేత్రమున కామాదిరాక్షసులు గూడుకట్టుకొని కాపురమున్నారు. ఇప్పుడు పరమాత్మను లోనికి ఆహ్వానించి ఆ రాక్షసులను తరిమివేయవలెను. ప్రకాశమున్నచోట చీకటి యుండుటకు సాహసింపదు. పలాయనము చిత్తగించును. అట్లే దైవప్రకాశమువెంట అజ్ఞానాంధకారము నిలవనే నిలవదు. తక్షణము పారిపోవును.

ఆగమార్థంతు దేవానాం ।
గమనార్థంతు రక్షసాం

ఓ దేవతలారా! రండు! ఓ రాక్షసులారా! పొండు అని పూజాకాలమున చెప్పు మంత్రము చాలా సముచితముగ నున్నది. గాఢ శాంతికాముకులైన ఈ ముముక్షువులు పర మాత్మను తమ హృదయములోనికి ఆహ్వానించుటకును ఈ సందర్భమున ఒకానొక భక్తుడు చెప్పిన ఈ క్రింది శ్లోకము ఉల్లేఖింపదగియున్నది

శ్రీరహార మమహృత్కళంకయా ।
వీక్ష్యతాం యది సలాయనం త్వయి
మామకే మమ ఘనాంధకారహే ।
నందనందన కథం న భీయసే

ఓ బాలకృష్ణా! వెన్నదొంగిలించుట మొదలైన చిలిపి చేష్టలు చేయుచున్నపుడు యశోద నిన్ను కొట్టవచ్చిన సమయ మున ఆమెకు చిక్కకుండ పారిపోయి ఎక్కడో చీకటి ప్రదే శములో నీవు దాగుకొన ప్రయత్నించుచుందువు. ఆ చీకటి చోటు ఎక్కడ ఉన్నదాయని నీవు ఆలోచించ నక్కరలేదు. నా హృదయమున బహు జన్మలనుండియు చీకటి (అజ్ఞానము) కాపురముండుచున్నది. కృష్ణా! రమ్ము! దయచేయుము! నా హృదయమునకు ప్రవేశింపుము! అట్లు చేసినచో నీవు

మహోదర దెబ్బలు తప్పిపోవును నాడు పట్టిన తిమ్మిరి వదలి పోవును (నా హృదయమందలి చీకటి తొలగిపోవును)

భగవంతుడు ప్రకాశస్వరూపుడు వారి సాన్నిధ్యమందు చీకటి ఉండుటకు అవకాశమే లేదు కావున ప్రతి వాడును ప్రయత్నపూర్వకముగ తన హృదయమందు జ్ఞాన దీపమును వెలిగించుకొనవలెను జ్ఞానదబ్బుయొక్క చరమ లక్ష్యమిదియే

నూనె లేనిచో ప్రమిదలోని దీపము ఆరిపోవును కరెంటు లేనిచో ఎలెక్ట్రిక్ దీపము ఆరిపోవును ప్రళయకాలమే కలిగినచో సూర్యుడు చంద్రుడు నక్షత్రములు అను జ్యోతులు ఆరిపోవును. మరి ఈ ప్రపంచమున ఆరిపోని దీపమేది? నిరంతరము ఏకధాటిగ ప్రకాశించునదేది? ఎన్ని ప్రళయములు సంభవించినను ఎన్ని అవాంతరములు తటస్థించినను అవిచ్ఛిన్నముగ అప్రతిహతముగ నిత్యతేజోవిరాజితమై వెలుగునదేది? అదియే ఆత్మ అదియే బ్రహ్మప్రకాశము అదియే పరంజ్యోతి దానికి ఆది లేదు అంతము లేదు దానిని వెలిగించువాడు లేడు ఆర్పగలవాడు లేడు. అది ఏనాటికిని ఆరునదియు కాదు ఆ జ్యోతి యున్నందువలననే ఈ సూర్యాది జ్యోతులన్నియు ప్రకాశించుచున్నవి

తమేవభాన్త మనుభాతి సర్వం
తస్యభాసా సర్వమిదం విభాతి

అని ఉపనిషత్తులు ఈ సత్యమునే ఉద్ఘాటించుచున్నవి
వేదము లన్నియు ఈ అఖండ దీపమునే పేర్కొని సంస్తుతించు
చున్నవి అదియే శివుని వాస్తవ స్వరూపము దాని సాక్షాత్
కారమే జీవిత లక్ష్యము దాని సాక్షాత్కారించుకొనుటయే
జీవిత పరమావధి ఆ పరమాత్మ దీపములకు దీపము

లోకము జాగ్రత్తులో ఉన్న దీపము స్వప్నము
ఉండదు స్వప్నములో ఉన్న దీపము సుషుప్తిలో ఉండదు
కాని ఈ ఆత్మదీపము ఈ పరంజ్యోతి జాగ్రత్స్వప్న సుషుప్తి
మూడింటియందును నిర్విరామముగ అవిచ్ఛిన్నముగ వెలు
గొందుచున్నది అట్టి చైతన్యదీపము నాశ్రయించినచో
అదియే తన నిజస్వరూపమను యనుభూతి కలుగునచో ఆ
జీవునకు దుఃఖము లవలేశమైనను ఉండదు అఖండానందము
నొక్క అనుభవము కలుగును మానవజీవిత మెప్పటికిని
అట్టి దివ్యానుభవము కొఱకే యగును

తృటిలో మోక్షము కలుగఁజేయుమని ప్రార్థించిన ఒక
వృద్ధునకును శ్రీ శంకరాచార్యులకును మధ్య జరిగిన ఈ క్రింది
సంభాషణము ఈ సందర్భమున పేర్కొనదగియున్నది

శంకరులు — ఏ ప్రకాశముచేత నీ వీ దృశ్య వస్తువుల నన్నిటి
తెలిసికొనుచున్నావు!

వృద్ధుడు — పగలు సూర్యుని ప్రకాశముచేత రాత్రి చంద్రు
కాంతియు, నక్షత్రములకాంతియు దీపాదుల
కాంతియు ప్రకాశముచేత

ఆ సూర్యాదులను చూచి తెలిసికొనుచున్నావు?

నేత్రములచే

ఆ నేత్రములను చూచి తెలిసికొనుచున్నావు?

బుద్ధిచే

ఆ బుద్ధిని చూచేది తెలిసికొనుచున్నావు? (ఆ బుద్ధిని ప్రకాశింపజేయుచున్నదేది!

ఆత్మవలన

ఆ ఆత్మయే సర్వప్రకాశకము అదియే నీ యథార్థ స్వరూపము అదియే నీవు. అట్టి నీ నిజస్వరూపమందు నిలకడ కలిగియుండుము. సమస్త దుఃఖములు తొలగి పోగలవు అదియే దుఃఖరహితమగు పరమానందస్థితి అదియే మోక్షము.

ఈ ప్రకారము (శ్రీ) శంకరాచార్యులవారు కాటికి కాళ్ళు జాపుకొనియున్న ఆ వృద్ధుని కనికరించి సూక్ష్మములో మోక్షమును తెలియజేసిరి

జ్యోతిషా మపి తజ్జ్యోతిః
తమసః పరముచ్యతే
జ్ఞానం జ్ఞేయం జ్ఞానగమ్యం
హృది సర్వస్య ధిష్ఠితమ్

ఆ గీతాచార్యుల సెలవిచ్చినట్లు జ్యోతులకు జ్యోతియై దీపములకు దీపమై తమస్సునకు పరమై జ్ఞానమూర్తియై జ్ఞేయస్వరూపమై ప్రతి ప్రాణియొక్క హృదయాలోకమున విరాజిల్లుచుండు ఆత్మజ్యోతిని చూచి చక్కగ తెలిసికొని భక్తి వైరాగ్య విచారణాది సాధనల ద్వారా అజ్ఞానియందు నిజమ కలిగియుండుటయే దీపావళి తత్త్వము. జను లీసత్యమును ఎంత శీఘ్రముగ గ్రహించిన అంత శ్రేయస్కరమై యుండగలదు

భారతీయులు జరుపుకొను పండుగలలో దీపావళి చాల ప్రముఖమైనది. ఆనాడు జనులు శుచిర్భూతులై దీపములను వెలిగించి పూజింతురు. దీపమును పూజించుటలోగల అంతరార్థమేమిటో తెలిసికొనవలెను. చీకటిలో సామాన్యముగ ప్రతివారును అనేక బాధలు పడుచుందురు. ఏ వస్తువు ఎక్కడున్నదో తెలియక పొరపాటులకు లోనగుచుందురు. ఇటువంటి చీకటులలో కాలికి ఏదైనా ముల్లుగాని కర్రగాని గట్టిగా కొట్టుకొనవచ్చును. తేలుగాని కరవవచ్చును. ఇట్టి పరిస్థితిలో ముందుగా దీపమును వెలిగించుటకే ప్రతివారును ప్రయత్నము చేయుదురు. ఇతర పనులన్నిటిని ఆపివైచి దీపమును వెలిగించు కార్యమే ఆ వ్యక్తి ప్రథమకర్తవ్యమై యుండును. ఏలయనగా ఆ ఒక్క కార్యము చేతనే అంధకారజనితములైన బాధలన్నియును నశించిపోవును

వాస్తవముగ చీకటి అనునదెక్కడ లేనేలేదు; దీప
ము యొక్క అభావమే చీకటి యనిపించును. ఇట్టి
స్థితియొక్క ఉనికి కారణ చీకటిలో కల్గుచు భయంకర
ములు అనదగు దుఃఖములు బాధలు అన్నియు తొలగిపోవలె
నన్న ఇతరములగు ఏ ఉపాయములున్ను పనికిరావు. దీపా
రాధన మొకటియే శరణ్యము. ఆ యొక్క కార్యమునకే దీపా
ర్పణమువలన కలుగు బాధలన్నియు నశించిపోవును.

అట్లే ప్రపంచములో జీవు డనుభవించుచున్న బాధ
లన్నిటికిని కారణము అజ్ఞానమే అయియున్నది. అజ్ఞానమనగా
నేమి? తాను కాని పదార్థము తానని తలంచుటయే అజ్ఞా
నము. తాను వాస్తవముగ దేహముకాదు ఇంద్రియములు
కాదు మనస్సుకాదు. తాను కాని ఉపాధిని తానని తలంచుట
ఒకటి తీసివేసేగాని నాలుకయొక్క అభీష్టములను నెరవేర్చ
రాదు పొట్ట అనూయకమైనది నాలుక మహా ప్రమాదకర
మైనది అధికముగ తినవద్దని పొట్ట చెప్పుచుండును దబిగా
ఉన్నది కాబట్టి మఱికొంత తినుమని నాలుక కోరుచు
చుండును కాబట్టి ముముక్షువులు సాధకులు నాలుకయొక్క
ఆకలిని సరకు గొనక దాని చెప్పుచేతలలో మెలగక
ఆది ఆడించినట్లు ఆడక, కుములు కొరకు ఆరోగ్యకరమైన
సాత్త్వికాహారమునే భుజించుచుండవలెను మితాహారము
సాత్త్వికాహారము ద్వారా శరీరశాంతము న్యాయార్జితాహారము
అనువానిని భుజించుట శరీరశుద్ధిని కలుగుజేయగలదు

ఆహారశుద్ధౌ సత్త్వశుద్ధిః సత్త్వశుద్ధౌ
ధ్రువా స్మృతిః స్మృతిలంభే సర్వగ్రంథీనాం విప్రమోక్షః

అని ఉపనిషత్తులు ఘోషించినట్లు ఆహారశుద్ధిచే రక్త శుద్ధి కలుగును రక్తశుద్ధిచే చైతన్యస్ఫూర్తి కలుగును చైతన్యస్ఫూర్తిచే బంధవిముక్తి సిద్ధించును కావున ఆహార నియమములను జాగరూకతతో పాటించుచు ఆరోగ్య సూత్రము లను చక్కగ ఆచరించి మంచి మనస్సుతో శుద్ధముగా ను ధ్యానము సాధకుడు కార్యాకార్యములను తెలిసికొని ఆచరించి పరబ్రహ్మముయొక్క నివాసమైన శరీరమను రథమును పరిశుభ్రముగా నుండునట్లుగ అనవరతము యత్నించుచుం వలెను

స్వశరీరే స్వయం జ్యోతిః అని ఉపనిషత్తులు చెప్పి నట్లు ఈ శరీరమందు స్వయం జ్యోతియగు పరమాత్మ నివసించి యున్నాడు. ఆ పరమాత్మయే కేవలము ఈ దేహమను ఉపా ధిని రథముగ ఉపయోగించుచున్నది. ఈ రేసులో మనము ఉంగ రథమును శుభ్రపరచి అలంకరించి సర్వాంగసుందరముగ తయారుచేయునట్లు శిల్పుడు ఈ ఉపాధియొక్క బాహ్యాభ్యం తరము లను అత్యంత పవిత్రముగనొనర్చి పరబ్రహ్మముయొక్క నివాసమునకు యోగ్యమైనదానిగ చేయవలెను శరీరరథము యొక్క బాహ్యశుద్ధినిగూర్చి విచారించియున్నాము. ఇపుడు అంతఃశుద్ధినిగూర్చి విచారింతము —

పాత్రయొక్క బయటిభాగము తోమి లోపల మురికి అట్లే యుంచినయెడల ఆ పాత్ర వంటచేయుటకు ఉపయోగి

ము : ? అట్టి శరీరములకు బాహ్యశుద్ధి కొంటే బు అంతశ్శుద్ధి
కు లేక్స్వగ కలిగియుం ఎతము అంగశుద్ధియు నా మనోనిర్మ
లత్వ ప్రాప్తియ సన్నిగంతి అపేక్ష యున్నది ద్రవ్యమంటియుమ చే
మనస్సు నా పిత్రిన బాది నాయి నా ము చే కలుషితమై
భగవన్నామము ర సాగ్యమై ఉన్నది మురికిచోట
బంధ బద్ధులవక ఇ ంప్పించు నా ? అగమార్గంబు
కేవాన — అని కోపులను అవ్యసి మటకు దు దుగ
గమార్గంబు ఒక్క గం — అని వాక్యములకు విద్యాయ
చెప్పవలయును నుక అట్టి ప్రాప్తియు యుండిరము తంద
వరమాత్మకు సాప్రతిల్పింగవతెవప్పు అరేక వ్యలకుంతియు
అంటట శిష్ట్య శ్రీతాగా యుండిన వానాది వాక్యముల
ముండుగా శరము చేయవ యున్నది రవని జరుగనిచో
శరీరము భగవన్నామము సాగు మాకుటకు అవకాశము ఉండదు

సదా భోగ భాగా యదూత్ వన వం
సదా వ గొ న ంబ మదూత్ విశ్వ స్త

అని (శ్రీ)రామచంద్ర బుహార్భ్యవ శ్లోకము నందు కలదు అనగా
భోగ ంగను తో ప్రపంచక విషయములకు వెంట పరిగిడ
వ రిమండి శ్రీరాముడు అరికూరముగ నెలవైపుడు
భగవన్నా కలిగి నాగన్నారియాంతు పుణ్యాత్ములయొద్దక
అతిథిగా యుగ వచ్చి చేరుకు శాస్త్ర దేశమును యుండిరము
గాగ ఇ స్వ సిన వయార్గముగ మండుటకు గాను అయ్యేది
అతిన ప్రిరి చావరవిశేషమై చెన్నొంచవలయును

ప్రకృతి పై అంతర్ముఖయానము ద్వైతధ్యానమునకు ఆత్మ పరిశోధనము వలన తెలియును, చిత్తమున నే దేహ ఇంద్రియ గుణములు ప్రవేశించుచున్నవో అవెల్ల క్రమముగ వశీకరించు చుండవలెను. పైనైన దుష్టభావనలు గానవించినచో వెంటనే గ్రహించవలెను. కర్మయోగముచే వాటిని [illegible] ఈ ప్రకారముగ ప్రతిరోజు ఆత్మ పరిశోధనము (Introspec tion) గావించినచో అచిరకాలములోనే చిత్తము శుద్ధమై భగవానుడు నివసించుటకు అనువైన దివ్య మందిరముగ మారును. పరబ్రహ్మమునకు దివ్యరథమై [illegible] గాన మనుష్యులగువారు తమ దేహరథమునందలి రాజ్యపర్యంతరమును అతిపవిత్రముగా నుంచుకొని బ్రహ్మ మందిరమును ఆధ్యాత్మిక రూపకముగ నెలకొల్పి బ్రహ్మను గాంచి ఆనందమును పొందవలయును. మనమిట్లు [illegible] మనకొక్కరికి బాహ్యవిషయములపై [illegible] [illegible] పరమాత్మయందే స్థాపించవలెను [illegible] మహిమ కలిగి వర్తించవలయును.

3 బ్రహ్మానంద ప్రాప్తికి సాధనోపాయములు

1 ఇంద్రియ నిగ్రహము

సాధకునికి ఈ సాధనలందుకొని బ్రహ్మానందమును అనుభవించుటకు ఇంద్రియ నిగ్రహము సంయమము చాలా అవసరము. సంయమమనగా నిగ్రహము మనస్సు ఇష్టమువచ్చి నట్లు పరుగెత్తుచున్నపుడు పగ్గముతో గుఱ్ఱమును లాగి పట్టినట్లు వివేకము చేతను వైరాగ్యముచేతను దానిని లాగి పట్టి యథాస్థానమందుంచుటయే సంయమము. పరమార్థ జీవితము సంయమముతోనే ప్రారంభించును. సంయమములేని జీవితము పశుజీవితము కాగలదు. సంయమమును కోల్పోగా అత్యంత మనస్సును దృశ్యవిషయములపై ఇష్టము వచ్చి నట్లు పోనీయక ఆత్మయందు స్థాపించినచో జీవునకు పరమశాంతి లభించి మానవుడు మాధవుడుగా శోభిల్లును. పశువు పశుపతి (ఈశ్వరుడు)గా మారిపోవును. ఇదియే జీవిత పరమావధి

అంకురములకుగాని, పశుపక్ష్యాదులకుగాని ఇతర ప్రాణికోట్లకుగాని పుట్టుకతో వచ్చిన బుద్ధి ప్రవృత్తులు అట్లే యుండును. మార్పు ఏమియు ఉండదు. సింహము క్రూరముగా పుట్టి క్రూరముగా చచ్చిపోవును. ఎటువంటి శిక్షణయిచ్చినను అంత్యకాలమువరకు ఏ మార్పును లేకయుండును. కాని

మానవుడట్లుగాక పుట్టుకతో తల్లిదండ్రుల సంస్కారయుతు
లలవాట్లను పెద్దల సహవాసము చేతను మహనీయులగు
గురువులయొక్క సాంగత్య సాహచర్యముల చేతను
నయొక్క శ్రవణ అనుష్ఠానములచేతను మొదలైనవాని సన్మార్గ
మున ప్రవర్తింపగలడు. జంతువులకును మానవులకును
ఈ యంతరమే కలదు. మానవుని యెడల బ్రహ్మసాక్షాత్కార
మహత్వమును అభ్యాస శక్తిని భగవానుడు ప్రసాదించెను
ఏది సద్వినియోగపఱచుకొనుటలోనే మానవుని మాని
ష్యము ఇమిడియున్నది

కాని అందరు మానవులు ఈ ప్రకారము చేయ
న్నారా? లేదు. మాయాప్రవాహమున చాలమంది
కొట్టుకొని పోవుచున్నారు. కాని ఎవరేని ఒడ్డుచేరువారు ఉపా
ధరు మాయను ప్రకృతిని జయించుటకు కొందరు అనుట
యున్నారు. కావున వీరు అధములు వీరు దుర్గతిని
ఎందుదురు. కొందరు ప్రయత్నము ప్రారంభించి మధ్యలో
విరమింతురు. వీరు మధ్యములు. వీరికి ప్రయత్నానుసారము
శ్రేష్ఠమైన సద్గతి కలుగవచ్చును. మరికొందరు ఎన్ని అంతరా
యములు సంప్రాప్తించినను తమ ప్రయత్నమును విడనాడరు. వీరు
ఉత్తములు. వీరికి సద్గతియే లభించును.

కావున ఉత్తములనగా మానవుడు తన జన్మలక్ష్య
మగు ఆత్మ సాక్షాత్కారమను పరమావధిని గుర్తెఱిగి,
దానికై అత్యావశ్యకమైనట్టి మనస్సంయమమును అలవాటు

తే గొంచెము సామాన్యము। ఇవి ఎ తనకు బుద్ధిని
ఇష్టమైన ప్రపంచ పదార్థముపైన పోవ బయలుదేరు నంతట
నదియు అభ్యసింపగోరువారు దానిపై ... వెంట మనస్సును
ప్రత్యాహార మొనర్చవలెను దానికి ఏ విధమైన వస్తువు
అత్యంత ప్రియమనియు విషయసుఖములకంటె మనోహరమైనదని ఉండిన
సుఖము ఆత్మయందు కలదనియు మనస్సునకు సర్వ చెప్పి
దానిని వెనుకకు మరలించి ఆత్మయందు స్థాపించవలెను

యతో యతో నిశ్చరతి మనశ్చంచల మస్థిరమ్
తత స్తతో నియమ్యైతదాత్మన్యేవ వశం నయేత్

అను శ్లోకమునందు గీతాచార్యుడీ తత్త్వమునే స్పష్ట
మొనర్చెను వసిష్ఠమహర్షియు శ్రీరామచంద్రునకు ఈ
ప్రకారము యోగవాసిష్ఠ గ్రంథమునందు విపులముగ బోధించి
యుండెను

యత్రాభిలాష స్తస్మాన్నం వంతత్యత్యస్థీయతే యది
ప్రాప్త ఏవాశ్ర తన్మోక్షః కిమేతావతి దుష్కరమ్

ఓ రామచంద్రా! మనస్సునకు ఏ ప్రాపంచిక పదార్థము
పైన ఎక్కువ అభిలాషకలదో ఆపదార్థమునుండి అదాని
వలన వదలి పెట్టి అన్నింటి క్రమక్రమముగా స్థిరము
పడి నిశ్చలత్వమును పొందగలదు అట్టి నిశ్చలయుక్తిచే
మోక్షము కాబట్టి ఇంతమాత్రపు కార్యమునందేమి ప్రయా
సము!

మనస్సు యమనియమానుసారి మహాత్ముల మాదిరిగా ఈ శక్తులు గమనించుచుండగ మన పూర్వీకులు కొన్ని ఆచారములు చేస్తుండిరి గమనార్హమైన తమకు తెలిసి యథార్థములు కొన్ని సత్యము వారి శిష్యులై పరార్థమును అడుగ వచ్చి చేసి మనల రాసిని జీవితమునందాచరించుచు ఆచరించనిదే యుండదు. కొందరు తమ శిష్యులుగ కూరను అచట నడిపెట్టి యూస్త విశము దాని కారణమేయుండును. మరికొందరు తమ శిష్యులైన వందలకు పదిలిచ్చుచున్నా ఈ యాచారము లన్నిటి యొక్క ఉద్దేశ్యము మనోనిగ్రహము మనస్సంయమనము ఏదియో విధముగ మనస్సును నియమములతో పోనియక అదుపు లక్ష్యలో నుంచుటే పెద్ద యొక్క అభిప్రాయము.

సంయమనములేని జీవితము జీవితమే కాదు. సాత్విక సంయమన శక్తి లేదు పశుప్రాయ సంయమనశక్తి లేదు అన్ని ఆహారములతో కూడిన మానవులకు ఆ ప్రకారము సంయమనకళాశీలులైన స్వభావ ంబినతో ఉన్న నిగ్రహశక్తి పోగలదు కాబట్టి మోక్షకాంక్షయులు ప్రతిమానవుడును తనకు భగవంతుడు ప్రసాదించిన శక్తిసామర్థ్యములను సదసద యోగముల చేయు సంయమనముతో ఉపయోగించి ఆ మహో న్నతమైన పరమానంద మనుభవించవలెను.

సంయమనమే జీవితమునకు శోభ. సంయమనములేని జీవితము జీవితమే కాదు. మానవుని మానవత్వము సంయమనముచే చక్కగా ప్రకాశించగలదు. ఇట్టి మాన

పర్వత మను కొలబద్ద సంశయమేయుని నొక్కి చెప్ప
వచ్చును పెలయునగా ఇంద్రియములు చెప్పినట్లు ఆడునది
పశుత్వ ప్రవృత్తితో పసంస్కారములు అది కలిగి యు ండునో
నృసిం అను అవియే కొనసాగుచుండును పేమాత్రము
మార్పుచెందక మార్పు కలుగకే పోవును అని బోధించినను
అర్థము చేసికొనగలుగు లేవాత. వాటికి లేదు కనుకనే పశు
జీవితము చా ఘోరమైనది బాధాకరమైనది జ్ఞానశూన్య
మైనది పెద్దలు చెప్పగురు దృష్టాంతమునకు ఒక పిల్లిని
తీసికొనవచ్చి మూర్పునపెట్టి ఓ పిల్లిగారూ ! ఎలుకలను
చ పవద్దు అహింసా పరమోధర్మః అని పావకాశముగ
బోధించినచో అది వినునా ! ఒక సంవత్సరము పనుసగ
బోధించినను ఆ నెలుక మరల అది పాతన స్కారమునకు
అనుగుణ్యముగనే ఆచరించుచుండును మారదు మార్పు
కలుగ జేసికొనవలెనను ఊహారే దానికి యుండదు పశు
స్వభావమునగా ఇదియే

కాని మానవుడు అట్లుకాదు తననున్నవచ్చిన చెడ్డ
సంస్కారములను తన ప్రయత్నములచేతను పెద్దల సాంగత్య
బోధలచేతను మార్పుచేసికొనగలడు పశువుగా జన్మించిన
వాడు పశుపతిగా మారగలడు అట్లు మారినవారు చరిత్రలో
కొల్లలుగానున్నారు శివుడు శివుడై మానవుడు మాధవుడై
పరిఢవిల్లిన సందర్భములు నెన్నెంటో చరిత్ర చూపుచున్నది.
కీని కంకటికికారణము న యుంటమే మనస్సును ఇంద్రియము

లను ఇట్టి వచ్చిట్లు పోసికొని కర్మము వట్టి గుజ్జమును లాగివదంపు ఇ అనుప్రలో మ చెక్కుటయే మానవుని గొప్పతనమునకు నిదర్శనము మహానుభావులైన ఈ శ్రీ ది శోధ ఎంత మహా రసముగ నున్నదో చూడుడు

మహాగని విచారేణ చేతసః స్వస్య నిగ్రహః
మహాగని కృతో యేన తేనాప్తం జన్మనః ఫలం

ఎవడు ఒకింత తత్త్వవిచారణచే మనస్సును కొంచెము నిగ్రహించినప్పటికిని అతడు మనుష్యజన్మ ఎత్తినందుకు గొప్పఫలితమును పొందినట్లే కాగలదు అగుని మహాగబన్మ ఫలప్రదమైనదే కాగలదు ఆహా! వేదమహర్షి సంయమమున కెంతటి ప్రాధాన్యత నొసగెనో చూడుడు కనుకనే తపస్తులు భగవద్గీత భారత భాగవత రామాయణాది శాస్త్రములు సంయమము అతిముఖ్యమైనదనియు అది లేని జీవితము వ్యర్థజీవితము కాగలదనియు చెప్పి పోయి చున్నవి

యోగస్య ప్రథమం ద్వారం వాఙ్నిరోధః

అని శ్రీ శంకరభగవత్పాదులు చెప్పినట్లు వాక్కు మొదలైన ఇంద్రియములను నిగ్రహించుటయే యోగమను భవనమునకు ముఖద్వారమని అనగా లోన ప్రవేశించుటకు ప్రథమద్వారమని స్పష్టమగుచున్నది యోగమనగా కేవలము బ్రహ్మైక్యము అట్టిదానికి మొదటిమెట్టు సంయమమేయని భగవత్పాదులు తేటతెల్లముగ తెలియజేయుచున్నారు.

ఇంద్రియగ్రామ సంగ్రామో జీవా భవసాగరః
తీర్త్వా తే సకలే తస్య కేనచిత్స్యాత్ కర్మణా

అని శ్రీ వసిష్ఠమహర్షి శ్రీరామచంద్రునకు తెలిపినట్లు మహాదుస్తర మైన ఈ సంసారసాగరము ఇంద్రియములతో సంస్కృతి యుద్ధముచేసి జయించుట అను సేతువు (వంతెన) చేతనే దాటుటకు వీలగును కాని ఇతరములగు ఏ కర్మలచేతను గాదు. ఏ క్షణమున ఈ యుద్ధము ప్రారంభమగునో ఆ క్షణము నుండియే దైవికమగు బ్రహ్మ ధర్మ భాగమగు వ్రతములు మొదలు నియమములు ఇందుకొఱకే యేర్పడినవి. ఈవిధమగు వ్రతములన్నియు ప్రధమ బ్రహ్మచర్యవ్రతము మొదలైన వన్నియు మానవుడు సంయమమును పొందుటకు చర్యాని ఆవశ్యకములుగ గణించుచున్నవి.

కావున్నీ పవిత్రవిధములు, మానవజీవితమునకు దైవ జీవితము (Divine Life) గడుపవలెను ప్రతివ్యక్తియు జీవి తాశయము పరిశీలించి ఆత్మానందమును అనుభవించి మోక్షప్రా ప్తి నొందుటకు ప్రతి వ్యక్తియు మోక్ష సాధనమునకు వ్రతధర్మ సోపానములు నడుచుకొనుట చేయవలెను. ఏలన మనుష్యుడు ఇంద్రియములకు లాగబడి తన వశమునందుండనిచో మనో లాగిలాడుచు తెలియకుండగనే విషయములకు దాసుడు గాడు

దాసత్వము Slavery అనగా ఏమన్నను, మానవుడు గల జాతివాడు దాసత్వమునకు అంగీకరించడు. కాని అనాది

గాలము మండీయు ఇంద్రియములను విషయములకు ప్రవృత్తి
మానవుడు దాసానుదాసుడై వాటి చెప్పుచేతలలో మెలగుచు
తత్ఫలితముగ ఈ సార సంసారమున ఎడి బొర్లాడు
చున్నాడు సంసార నాటక రంగమున తెరచాటుననుండి వేషము
లను వేయుచు ఒక్కొక్క వేషముతో రంగస్థలిపై కొద్దిసేపు
నాట్యమాడి తిరిగి తెరచాటునకు పోవుచున్నాడు. ఇది
యంతయు విషయ దాసత్వముకొరకు దారుణ ఫలితము

ఆత్మస్వరూపముగ జీవుడు ప్రకృతికాని దాసుడు కాదు
శంకరుడే గాని కింకరుడు కాడు అజ్ఞానవశమున కింకరత్వము
నకు దాసత్వమునకు పాల్పడి ఇంద్రియములు ఆదేశించునట్లు
ఆడుచు అల్పమైన జడ పదార్థములకు ప్రతీకములుగా శబ్ద
స్పర్శాది విషయములకు లోబడి పోవుచున్నాడు. స్వాతంత్ర్యము
బ్రిటిష్ పరిపాలకులకు లోబడి ఆత్మస్వాతంత్ర్యమునకై భారతీయులు
ఎన్ని ఇక్కట్లు అనుభవించినది సత్యాంశము విదితము కదా! దాని
కాధారముగ జనులు విజ్ఞానులవారై తెల్పుచుండు గాని
తోయిన లేదు స్వాతంత్ర్యము కొఱకై వర్తనముల తగుబడి
దీర్ఘపోరాటమును సలిపి ఎన్నియో త్యాగములు చేసి సుఖము
లన్నియు విడి జైళ్ళకేగి ఎట్టకేలకు స్వరాజ్యమును సంపాదించి
మహాత్ములు జయముగల్గి ఇపుడు ఆ భారత దేశములు
కూడ అట్లే తెల్లవారి గౌరవముండి తప్పించుకొని
స్వతంత్ర వాయువులు పీల్చుకొనుచున్నారు

అయితే ఆ బాలకాలములందే జీవుడు అనుభవించు చున్న యీ ఇంద్రియ దాసత్వ స్థితి ఒకరిచ్చినది కాదు అజ్ఞానమువలన జీవుడు తనకు తాను కొనితెచ్చుకొనినదే సాలెపురుగు తన వస్తువు దారము అల్లుకొని స్వనిర్మిత బంధమున తగులుకొని నానా యాతనలను అనుభవించునట్లు జీవుడు కూడ తన నిజస్వరూపమును మరచి ఆత్మను విస్మరించి మాయామోహము బడి అస్థిరమైన వాటికన్నిటికిని గురవచి స్వశక్తివిషయమంతయు లోబడిపోయి ప్రవృత్తి దయనీయస్థితికి దిగజారిపోయినాడు.

ఇక దీనికట్టి స్థితి కలుగకుండుటకు చూపవలెను గడచిన దానిగూర్చి వగచిన ప్రయోజనములేదు. ఇప్పుడు చేయవలసిన పనిని గూర్చి తీవ్రముగ ఆలోచించి భవిష్యత్తును సఫలవంతముగ గావించుకొనవలెను. విషయవాసనలు కొలంది హరిదాసులు కావలెను రామదాసులు కావలెను ఇంద్రియములకు ప్రాపంచిక విషయభోగములకు తలవంచక భగవంతునకు తలవంచవలెను. పోయిన తన వ్యక్తిత్వమును తిరిగి సంపాదించవలెను. నేను దేహమును కాను ఇంద్రియములు గాను మనస్సుగాను వీని యన్నిటికి సాక్షినైన ప్రత్యగాత్మనే యను అనుభూతిని బడయవలెను. చిదానందరూపః శివోఽహమ్ శివోఽహమ్ అని ఎలుగెత్తి పాడవలెను. నేను భగవదంశభూతుడను అని పరిపూర్ణముగ నిశ్చయించి ధ్యానించి అనుభవించి తదనుగుణ్యముగ వ్యవహరించవలెను

ఇంద్రియములకు గోచరించు పదార్థములను వాటి యిష్ట
రాదు. ఒకే ఒక సంయమమును అభ్యసించి కొన్ని క్రమముల
నియమములను బట్టి మన మాదు చెప్పినట్లు ఇంద్రియములు
ప్రవర్తించు స్థితికి రావలెను. తన ఆదుపాజ్ఞలలో అవి మెలగు
నట్లు చూడవలెను. ప్రాపంచిక పదార్థములయొక్క క్షణికత్వ
మును గుర్తించి వానివల్ల తోచిన వాటి మీదల విరక్తిని
కలిగియుండవలెను. ఈ ప్రకారముగ దృశ్యవిషయములపై
మోహ మెప్పుడు తగ్గిపోయినదో అప్పుడిక మనస్సు బయటకు
పరుగిడక అంతరంగమున ఆత్మోన్ముఖమై వర్తించును.

ఇందుల కెంతయో పట్టుదల అవసరము. పవిత్రత
సహనము పట్టుదల (Purity patience perseverance)
అను ధర్మత్రయమును బట్టి ఈ నివృత్తిమార్గ లక్ష్యమును
సాధించుటకు తీవ్రప్రయత్నము మాచరించవలెను. మానవజన్మ
మరల మరల వచ్చునది కాదు.

పునర్గ్రామః పునః క్షేత్రం పునర్విత్తం పునర్గృహమ్
పునః శుభాశుభం కర్మ న శరీరం పునః పునః

గ్రామము పోయినచో తిరిగి సంపాదించవచ్చును.
పొలము పోయినచో తిరిగి సంపాదించవచ్చును. అట్లే ధనము
గాని ఇతర వస్తువులుగాని పోయినచో తిరిగి ఎట్టివైన రాబట్టు
కొనవచ్చును. కాని అన్ని హంగులతో కూడిన ఈ మానవ
శరీరము రాలిపోయినచో తిరిగి అట్టి అనుకూలము లభ్యమగుటకు
కష్టతరము కాబట్టి సార్థక్యము దాపురించక పూర్వమే

కూటస్థుడు తన స్వప్రకాశనచే ప్రకాశించి విషయ
వాసనాయుతమగు శీలాంబలి యొసంగి తాను ప్రభువగు ఆత్మయే
యని వడివడి చింతనచేయుచు అట్టి ఆత్మస్థితియందు నిలకడగల్గి
బ్రహ్మానంద వైభవ మనుభవించవలెను. బుద్ధిని ధీగుణ
గను వదలిర్ధముగను నుంచుకొని అద్దాని అవస్థ అత్మల
మనస్సు ప్రవృత్తి చట్టు చూపవ యును

కూటస్థుని ఉపాధి ఒక పెద్ద ప్రభుత్వము వంటిది
ప్రభుత్వ యంత్రాంగమందు ప్రభువు మొదలుకొని చిన్న
ఉద్యోగివఱకు ఎందఱో వ్యక్తులు పాల్గొనుచు తమ తమ
నిర్ణీత విధులను స్వతంత్రముగ నిర్వర్తించుచు ఉందురు. పై
అధికారియొక్క ఆదేశమును క్రింది అధికారి వినయ విధేయత
లతో స్వీకరించి కార్యాన్వితి మొనర్చుచుందురు. అట్లే ఈ
ఉపాధియందును బుద్ధి మనస్సు ఇంద్రియములు శరీరము
మొదలైనవి ఒకదానియందొకటి ఒకదానికొకటి క్రమముగ ఆజ్ఞలను
స్వీకరించుచు పైవాని ఆదేశమును శిరసావహించుచు కలిసి
కొట్టుచునుంగ వ్యవహరించు చుందు ఈబుద్ధ్యాదులన్నిటిని ప్రకాశ
మున ఉంచ నేయునది ఆత్మజ్యోతియై ఈ బుద్ధ్యాదులన్నియు
ఆత్మసాన్నిధ్యముచే ప్రకాశవంతములై చైతన్యయుక్తములై
యుండుచున్నవి. ఆసాక్షిమైనసాన్నిధ్య మందు వ్యక్తి
పనిచేయు

ఈ దేహేంద్రియాదియావ దుపాధియందు ఆత్మకు
అత్యంత సమీపమున ఉన్నది బుద్ధి. బుద్ధికి తవల ఉన్నది

మనస్సు మనస్సుకు తనేంతున్నది ఇంద్రియములు ఇంద్రియ
ములకు తనేం ఉన్నది దేహము బుద్ధి ఆత్మకు అతీతమైన
వంత ఉండుటవలన సాక్షాత్ శ్రీ పరంజ్యోతి వెలయుచుండును
అది నిశ్చయాత్మకమైనది. మనస్సు సంకల్పాత్మకమైనది.
అనగా మనస్సుయొక్క స్వభావము సంకల్పించుట బుద్ధి
యొక్క స్వభావము నిశ్చయించుట కాబట్టి ఈ ఉపాధి
యందు బుద్ధియే కార్యాకార్యవివేచన చేయునట్టిది ఏది చేయ
వలెనో ఎట్లు చేయవలెనో నిర్ణయించుచుండును దృష్టాంత
మునకు—

ఒక గ్రామమున ఒక ఆధ్యాత్మిక మహాశయుడు ప్రతిరో
జు సాయంత్రము 6 గంటలు మొదలుకొని 8½ గంటల
వరకు కాని నిర్ణీత సమయము అందు చేరుకొని ప్రజలు
ఆసీనులై వక్తలయొక్క ప్రవచనములను ఉపదేశములను
వినుచుండిరి. సరిగా 6 గంటలు అయినది శ్రోతలలో ఒకరికి
ఆకలి ప్రారంభమైనది. అప్పుడు అతని మనస్సు మెల్లగా
బుద్ధితో ఇట్లనెను ఇంటికి వెళ్లినచో భోజనసమయమైనది
ఆకలిగా ఉన్నది. కాబట్టి బుద్ధి దానికి ఈ ప్రకారముగ
దండించెను— ఓ మనస్సా! ఇంకొక అరగంట సేపు
ఓర్పుతో ఉండుము! సభ పూర్తియగును ఇటువంటి
అవకాశము ఎల్లప్పుడు లభించునా ? కట్టి మహాత్ములు
ఎప్పుడైన మన గ్రామమునకు విచ్చేయుదురా ? ఎప్పుడున్న
ఆకలియే, ఎప్పుడున్న తిండియే ఎప్పుడున్న సంసారమే

కాబట్టి ఇంకొక్క అరగంట మొదలగు కూర్చొనియుండుము
ఇచ్చట పరిశీలించినది మనస్సు నిశ్చయించినది బుద్ధి
బుద్ధియొక్క ఆదేశము లేక ఈ ఉపాధియందు ఏదియు
కదలుటగాని మెదలుట గాని జరుగదు ప్రధమమంత్రియొక్క
ఆజ్ఞ లేనిదే ప్రభుత్వమునందే కార్యక్రమములు జరుగుట
కెట్లు వీలులేదో అట్లే ఈ ఉపాధియందును మనస్సుగాని
ఇంద్రియములుగాని దేహముగాని బుద్ధియొక్క పర్మిషన్
లేనిదే ఏపనియు చేయజాలవు

కాబట్టి బుద్ధి ఏకాగ్రముగ తేజోవంతముగ ప్రజ్ఞా
యుతముగ పవిత్రముగ నున్నప్పుడు ఉపాధిచే నొనర్పబడు
కార్యములన్నియు అత్యంత శుభప్రదములుగ నుండగలవు
కొండొకచో ఈ బుద్ధి వివేకరహితమై వక్రమై అపవిత్రమై
మన్నంపాకరము లేపైయుండినను అట్టివారి దుర్బుద్ధిన్ని
నిర్లిప్తమై హేయమై లోకాపవాద సజనకములై
యుండును గనుక శ్రీకృష్ణపరమాత్మ బుద్ధిని అత్యంత పవి
త్రముగ నుంచుకొనవలెనని అర్జునునకు బోధించి యున్నాడు
(బుద్ధ్యావిశుద్ధయాయుక్తో)

ఒక బండి తోలునప్పుడు తెలివైనవాడై మెలంచునది
సారథియే కాని లాగుచున్నటువంటి ఎద్దులుకాని
బండిని లాగుచున్న గుఱ్ఱములుకాని కావు సారధి తెలివి
తక్కువవాడు అయినచో బండి గుఱ్ఱములు యజమాని

అందువలన గోవిందా! ఉపనిషత్తులు అట్లే ఈ ఉపాధియందు
దేహము రథమువంటిది ఇంద్రియములు గుర్రములు వంటివి
మనస్సు పగ్గమువంటిది బుద్ధి సారధివంటిది అంటి మరక్షీర
ముగ గమ్యస్థానము చేరవలెనన్న సారధి బుద్ధికుశలుడై
యెట్లుండవలెనో అట్లే జీవుడు మరక్షీరముగా మోక్షధామము
చేరవలెనన్న బుద్ధి ప్రజ్ఞాయుతమై కీలకమై సుశీలమై
యుండవలెను. మనస్సు అదుపులో నుంచుటకు యింత
వలెను. మనస్సు యెప్పుడైన దుర్మార్గము నవలంబించుట
కుద్యుక్తమైనచో ధర్మమార్గముగ ప్రవర్తించినచో బుద్ధి
దానిని మందలించి సరియైన మార్గమునకు అధర్మమున
ప్రవేశించకుండునట్లుగను చేయవలెను బుద్ధిచేయవలసిన పని
యిదియే

అట్లుకాక బుద్ధి మనస్సుకు లోబడినచో మనస్సెటు
లాడిన అటు పోవుచుండినచో మనస్సుకు బానిస అయినచో
ఆజీవుని అధోగతికి తీసికొని పోగలదు అట్టి పరిశ్రితమైన
బుద్ధిగల జీవునకు యుక్తాయుక్తములు కరువైపోవును అజ్ఞాని
యొక్క బుద్ధి మనస్సు చెప్పిన దానిని తలూపిన అమోదించు
చుండును మనసు దొంగతనము చేయవలెనని సంకల్పించిన
నచో అట్లే చేయుమని ఆదేశించును జ్ఞానియొక్క బుద్ధి అట్లు
కాదు దొంగతనము మహాపాపము కావున ఎన్నడును
చేయరాదు అని హెచ్చరించి ఆ మనస్సును అట్టి దుష్కా-

ర్యము నుండి విరమింపజేయును. జ్ఞానికి అజ్ఞానికి భేదమే యిదియే. అజ్ఞానిబుద్ధి మనస్సునకు లోబడును. జ్ఞానిబుద్ధి మనస్సును అదుపులో నుంచి తన ఆదేశానుసారము ధర్మమార్గమున నడిపించుచుండును.

కావున సాధకుడు సద్గురూపదేశము చేతను సద్గ్రంథ పఠనము చేతను మహాత్ముల సాంగత్యము చేతను తన అనుష్ఠానము చేతను బుద్ధిని అత్యంతశుద్ధముగ నొనర్చుకొని మనస్సునకు ఇంద్రియములను పాలించవలె. దానిని సన్మార్గమున నడుపునట్లు చేయుచు క్రమక్రమముగ వైరాగ్యభావమును పెంపొందించవలెను. ఆ పిదప మానావమానములందును, శీతోష్ణములందును సమదృష్టిని అభ్యసించవలెను. సమత్వం యోగ ఉచ్యతే అనునట్లు అట్టి సమభావమే యోగమని చెప్పబడును.

2 సమత్వము

అర్జునుడీ పర్యాయము శ్రీకృష్ణపరమాత్మ నిట్లు ప్రశ్నించెను

కృష్ణా! ప్రపంచములో తపస్సంపన్నులైన మహాత్ము లనేకులు, యోగనిష్ఠా పరులైన బ్రహ్మర్షులు ఎందరో గలరు గదా! వీరిలో పరిపూర్ణస్థితిని బడసిన జీవన్ముక్తులైన మహాత్ము లనే ఎట్లు తెలిసికొనగలము? అట్టి వైరాగ్యాంతరమును బొందిన వారిని తెలిసికొనుటకు గుర్తులేమి? అగ్రగణ్యుల

ప్రశ్నమాత్రి ధనంజయుని ఆప్రశ్న కిట్లు సమాధాన మొసం
గెను — అర్జునా ! ఎవడు మానావమానముల యందును,
ందా స్తుతులయందును సమభావము గలిగి యుండునో అట్టి
గారిని జీవన్ముక్తులుగ నెంచ గదము

భగవానుని ఈ సమాధానము మానవుని కెన్నటికి
యను పరీక్షించుటకు చక్కని కొలతబద్దగ ఉపయోగించు
న్నది ఎవరైన దూషించినప్పుడు నిందించినప్పుడు అజ్ఞా
ఒక్రిందులై పోవును క్రోధావిష్టులగుదురు. కొందరు కలవడి
ంతనే కుంగిపోవుదురు. కాని జ్ఞానియగువాడు ఆ యా నింద
చే ఏమాత్రము ప్రభావితుడు కాకుండును

Censure and praise are Mere vibrations of
e air నిందగాని స్తుతిగాని గాలిలోని తరంగములు
మాత్రమే అని భావించుచు నిశ్చలంతుడు నిశ్చయముగా
ండును నిందలితుడు కాకుండును వాస్తవముగ విచారించి
నో ఎవరైన తిట్టినప్పుడు జరిగిన దేమంటేమి ? ఆ తిట్టు
మ శబ్దము వాయువులో ఒక తరంగము (wave) మ
జనగేను అంతమాత్రమువలన ఎదుటివాడు తన కేదో
ఖోపోయినదని భావించవలసిన పనియేమి ? దాని వలన తన
కు అపకారము జరిగినది ? ఆ తిట్టు అను శబ్ద తరంగ
ము తాను స్వీకరించినచో బాధ కలుగునుగాని స్వీకరింప
నో ఇచ్చినవారి యొద్దకే అది తిరిగి పోవును (Return to
e sender)

ఒకప్పుడు బుద్ధదేవుడు ఎచటికో పాదచారియై పోవు చుండెను. మార్గమధ్యమున ఒకడు కనుపించి అదే పనిగా బుద్ధుని దూషింప మొదలిడెను. కాని ఆ దూషణలను బుద్ధ దేవుడు మాత్రము వినక గొనక తన దారిన తాను పోవుచుండెను. అప్పుడా పాంథుడు బుద్ధుని జూచి అయ్యా! మిమ్ములను చాల సేపటినుండి తిట్టుచున్నాను గదా! మీకు కోపము రాకపోవుటకేమి కారణము? అని ప్రశ్నింప అందులకు తథాగతుడిట్లు సమాధాన మిచ్చెను—

నాయనా! మీ యింటికి ఎవరైన అతిథి వచ్చినచో అతని నాదరించి మర్యాద చేసినపుడు మాత్రమే అతడు మీ ఆతిథ్యమును స్వీకరించి మీ యింటిలో విశ్రాంతి తీసికొనును. అట్లు గాక అతడు విముఖుడై ఏమియు పుచ్చుకొనక ఉపేక్షా భావము కలిగియున్నచో అతడు కూడి చూచి తిరిగి యింటికి పోవునుగదా! అట్లే నీవు నన్ను దూషించుచున్నావు. ఆ దూషణను నేను స్వీకరించినచో మాత్రమే నాకు బాధ కలుగును. కాని ఆ ప్రకారము నేను చేయలేదు. ఆ దూషణ మాటల యెడ ఉపేక్షాభావమును వహించితిని. అందుచే ఆ దూష్య వచనములు నీయొద్దకే వచ్చి చేరినవి. బుద్ధుని ఆ వాక్యములచే ఏమియు కాని కనువిప్పు కలిగెను.

మహనీయులైన వారెన్నడూ యమ తృణచేయరు. దీపా యనుల చేతను అనేకవిధములను ఉపయోగపడుదురు.

దా వాక్యములచే ప్రభావితుడు కాకుండుట గొప్పకై ఒక మహనీయుడు అవలంబించిన పద్ధతిని చూడుడు.—

మన్నిందయా యది జనః పరితోషమేతి
నన్వప్రయత్నసులభో ఽయమనుగ్రహో మే
శ్రేయోర్థినో హి పురుషాః పరతుష్టిహేతోః
దుఃఖార్జితాన్యపి ధనాని పరిత్యజంతి

నన్ను తిట్టి ఎవడైనా సంతోషపడుటో అది నా కష్టము ఎందుకనగా ఇతరులకు సంతోష పెట్టుటకు ఆ శ్రమ ఎంతయో ఖర్చుపెట్టి కొందఱు సత్రములను కట్టించుదురు కొందఱు బాధ్యులను రక్షించుదురు కొందఱు భూదానము చేయుచుందురు కొందఱు వస్త్రములను పంచుచుందురు కాని నేనో, ఒక్క పైసా ఖర్చు చేయక నేనే సంతోషము కలుగుటకు కారణభూతుడనగుచున్నాను నన్ను తిట్టి ఒకడు సంతోషపడుచున్నాడనగా అతని సంతోషమునకు నేనే కారణమును గదా నా వలనే గదా వానికి అంత ఆనందము కలిగినది. ఆహా! ఇతరుల ఆనందము కొరకై జనులు వేనవేల రూప్యములు ఖర్చుపెట్టుచుండ, మాత్రము ఖర్చు చేయకయే వానికి సంతోషమును కలుగ జేయుచున్నాను గదా! — అని ఒక మహాత్ముడు తనలో తలంచుకొని నిందలకు అతీతుడై నిలచెను.

సామాన్యపరిస్థితులలో అందరును ప్రశాంతముగనే యుందురు. కాని జీవితములో కొన్ని ఒడిదుడుకులు

సంభవించినప్పుడు జనులు తమకై కలువారి వృథా
అభిమానముచే విచారించినప్పుడు నామామృతలు కల్పించుకొని
పోవుదురు వారి పరిస్థితి బాధాప్రదమైనట్లు సెట్లగును గా
జ్ఞానవంతుడు స్థితప్రజ్ఞుడై మేరువు గంభీరుడై దూమ
ధ్వానములకు రత్నంబై సను చలింపక యుండును గాలివీచ
నప్పుడు గు దురావలి ఎంతటిదాకు రెండును ఒకేచోట నిశ్చ
లముగనుండును పెనుగాలి వీచినచో ఆకు ఎగిరి బహుదూరమ
పడును. గుండురాయి యథాప్రకారము కదలక యుం
డును ఇది యే జ్ఞానికి అజ్ఞానికి గల భేదము జ్ఞాని సుఖదు
ఃఖముల అజ్ఞాని నిందలకు భయపడి తబ్బిబ్బగును వి
చిత్రత్వమును పొందును

ఒకింత వివేకము ఉపయోగించి చూచినచో ప్రపం
చమున మనోవికారములకు ఆస్కారమే యుండదు వివే
కహీనుడే చిత్తవైకల్యము పొందుచుండును గాని వివే
కము కలుగు జ్ఞాని కాదు

పొగడకుండువాడు మరియును పొగడువాడు
తిట్టుచుండువాడు మరియును తిట్టువాడు
ఒక్కటై యుండు సృష్టిగుణములన్న చెప్పుడు
స్వాంతమున సర్వధర్మంబున శాంతిమీరి
ఎత్తిపొడుచు కంఠము ఎత్తిపాడు
యతివరాళికి ఓం తత్సదనుచు నాథు

వివేకానందుల పై వాక్యము లీ సందర్భమున స్ఫూర్తి నొందుచునో నడగినవి. అందరము ఒకే అభ్యుదయమునకు విహరించుచు లోకములో నీదైవదయమంతయు ఆరవత్తి స్థితులలో నైనను మనస్సున సమన్వయము పొందుటకొని గలదు. ఆత్మతత్త్వము తెలియని అవివేకులకే ప్రపంచమున వెగడుగున అవస్థలు. సంధి వెందుదుండదు దుఃఖము స్ఫురించుట డను జ్ఞాన విజ్ఞాన నిత్య వస్తు విశేషము కలవారై ధ్యానము ఎడతెగని ఈశ్వరమూలను ప్రాపంచిక విషయము లను అట్టిస్థితి నిర్వికారుడై సమాధిస్థుడై యుండును. అతని క్రమ శీతోష్ణ సుఖదుఃఖ మానావమానాది ద్వంద్వములు యను సమత్వమును (balance) సాధించగలిగియుండుట- శ్రవణముచే ప్రతివారికి అట్టి నిర్వికార స్థితి తప్పక కలుగుచు ండును.

పూర్వకాలమున ఒకా నొక గురువు తన శిష్యునకీ విధముగ బోధించెను. నాయనా! నిరాశ్రయుల సేవకును కనిపించుకొన్న విచారములు మాత్రమే యని తెలిసికొనుము. తెలియక మనాడు నిన్ను స్తుతించు వారు తన స్వార్థము కొరకై నీ వలన లాభము జరిగినచో సేన నిన్ను దుయ్య బట్టుట సిద్ధముగాగలదు. ఆటిచో అతడు కావించిన స్తుతి మనకేమైన విలువ యుండునా? కావున స్తోత్రములకు పొంగి పోరాదు. వందిమాగధులు చేయు స్తోత్రములకు లొంగకుండు వారలే తప్పిపోవుదురు కాని విశేష వెలుగు కాదు కాదు

అట్టి జనులు గాబట్టి మృతి నొందుట సామాన్యులే
ప్రభావితులగుదురు కాని ఒకరి విరాళ మనుభవము కాదు

కొందరు ఈ ప్రకారముగ చెప్పుదురు నేనేమియు
తప్పు చేయలేదు నాకు అకారణముగ కష్టము ఇచ్చుచున్నాడు
నాయనా! నీ వేమియు తప్పుచేయలేదా ఒక పెద్దతప్పు
చేసియే యున్నావు క్రిందటి జన్మలో ఆత్మ సాక్షాత్కారము
నకై నీవు ప్రయత్నము సల్పలేదు అదియే గొప్ప తప్పిదము
నీవు ప్రయత్నము చేయలేదని మా పెద్దలు తెలియుదురు అని
అందువలనే క్రిందటి జన్మలో నిజముగా నీవు ఆత్మజ్ఞానమును
సంపాదించి యుండినచో నీకు జన్మరాహిత్యమే సిద్ధించి
యుండెడిది ఇప్పుడు పుట్టియుండవు కాని అట్లుగాక నీ విప్పుడు
జన్మించినావు కాబట్టి పూర్వజన్మమున మోక్షప్రయత్నము
నీవు చేయలేదనియే అర్థము అది ఎంత పొరపాటు! ఎంత తప్పిదము
కాని నేనేమియు తప్పు చేయలేదే యని నీ వెట్లనగలవు?
నీవు పూర్వజన్మలో జన్మరాహిత్యమునకై ప్రయత్నము
చేయక పోవుట బ్రహ్మాండమైన పొరపాటు కదా! కావున
నీవు గొప్ప అపరాధమును చేసియే యున్నావు అని
భావించవలెను వారు తమ్ము అకారణముగ తిట్టలేదు కాని
తమ్ముండు వలననే తిట్టినారు కావున నే నిందులకు బాధ
పడ పోనక్కరలేదు అని ఈ ప్రకారముగ నీలో నీవు
సమన్వయము చేసికొని శాంతి నొందుము

నహ్యుత్తరాధః కిముకారణం స్మృతం
మదర్థ్యమూహేత్యపి నైవ చిన్త్యయేత్
న యత్స్మృతా ప్రాక్తనబంధనిమ్నృతి
స్తతో ఒపరాధ పరమోను భవేత్

అను ఈ శ్లోకము నేను చెప్పిన భావమునే స్పష్టీకరించు చున్నది కాబట్టి నాయనా ! సత్య వ్యవహారమందు ఒకాలు కొంతవరకో నుండును ఇతరులకొక్క పోగ పైబడు ధూమము లవ ఏ మాత్రము ప్రభావితులు కాబడు తగ్గత్ జాగ్రత్త ! జాగ్రత !

పూర్వకాలము ఒకానొక గురువు తన శిష్యులకు గావించిన ఈ హితబోధ ఎంత అర్థవంతముగ ఉత్తేజకరముగ నున్నది మునుముందు పాఠకులకు ఎంత ప్రయోజనకరముగ నున్నది ! శ్రీవివేకానందుల వారు సన్యాసిగీతము (The song of the Sannyasin) యందిట్టి భావములనే స్పష్టీకరించి యున్నారు.

Few only know the Truth The rest will hate and laugh at the great one but pay no heed.

కొందఱే సత్యమెఱుంగుదు రుండురింక
గాక తక్కినవారలు ఘనునిదెన్ను
చేరి ద్వేష హాస్యంబు చేతురోగ

Let one put garlands on another kick thus frame say naught No Praise nor blame can be Where praiser praised and blamer blamed are one Thus be thou calm, sanyasin told I say

om tat sat Om !

కాయమిద్దాని లక్ష్యంబు సేయబోకు
దాని కొనకట్టి మందిరపదంబిగదును
నిందచేసిన నిందక నిందయనక
పొగడెడువాడు మఱియును పొగడువాడు
తిట్టబడువాడు మఱియును తిట్టువాడు
నొక్కటై యుండ స్తుతినిందలున్న చెప్పుము
స్వాంతమును నిశ్చలంబుగ శాంతిమంచి
ఏత్రిపాదము కలదు ఏత్రిపాదు
ఓయి సన్యాసి ధీర ఓం తత్సదయని పాడు

ఇదామ్రతిలుంచు మనస్సున సమభావము(Equilibrium) ఉండుటకు ఒక గొప్పసాధన దీనికి యోగమనియు గీతాచార్యులు సెలవిచ్చియున్నారు (సమత్వం యోగ ఉచ్యతే) [illegible]

1) [illegible]

2) [illegible]

8) సత్పురుషులు గ్రంథములయందు తెలిపినట్లు దేహా
ఎవరైన నిందించినప్పుడు గాని పొగడినప్పుడు గాని చిత్తమునం
దేవిధమైన వికారము కలుగనీయక సమభావముతో సంచ
రించుటే పై వాక్యము యొక్క సారాంశము

ఎవరైన నిందించినను తిట్టినను అపకారము చేసినను ప్రతి
వారు తమలో తాము బాగుగ విమర్శించుకొని తమ అంతః
కరణమును శ్రద్ధగా పరిశోధించుకొని ఎదుటివారి నిందావచ
నములైన దోషము తమయందేమైన ఉండినచో దానిని
తొలగించుకొనవలెను తన యందే దోషములు
లేకుండిన ఎదుటివాడు ఎత్తి చూపిన దానిని తద్ద్వారా
తనయొక్క చిత్త నైర్మల్యత్వమునకు సోపానము కలుగ
జేసినందులకు అతనికి కృతజ్ఞులై యుండవలెను అట్లుకాక
తనయందు కొంచెమైన దోషము లేనిచో అకారణముగ అతడు
నిందవేసినచో దానిని గురించి ఏమాత్రము పట్టి దుఃఖిం
చినట్లు కూడ దానిని ప్రకటించుట గాని చేసి వినయముగ
తటస్థముగ నుండవలెను

ఇట్టి నిందా స్తుతులకు అతీతులుగ ఉండు
టకై మహాత్ములు ఉపాయమున్న దలచు అది యేమనగా
ఎవరైన నిందించు నప్పుడు అతడు దేనిని నిందించుచున్నాడు ?
శరీరమునా ? ఆత్మనా ? అని ప్రశ్న చూసుకొనవలెను

ఆత్మానం యది నిన్దన్తి నిన్దతి స్వయమేవహి
శరీరం యది నిన్దన్తి సహాయాస్తే జనా మమ

ఆత్మను నిందించినచో నిందించు వాని ఆత్మయు నిందింప బడిన వాని ఆత్మయు ఒకటే కావున నిందించువాడు తన్ను తాను నిందించుకొని నట్లు కాగలడు. ఇక శరీరమును నిందించి నచో అది రక్తమాంసాదులతో మల మూత్రాదులతో నిండి నిందార్హమై యుండుటచే అట్టి నింద నహేతుకము. ముముక్షువు ముముక్షువు యొక్క సాధనకు పై చెప్పు సహనాభ్యాసముగ కూడ నుండుచున్నది కావున రెండు విధములుగాను ముముక్షువులు నిందలచే చిత్తవికారము నొందవలసిన అగత్యము లేకున్నది.

ఈ ప్రకారముగ సాధకుడు వివేకియై యోచించి పరుల దూషణ భావములయందు ఏ మాత్రము కలత నిందా స్తుతులందు సమ భావమును వహించి ఇట్టి మహోన్నత సాధనము ద్వారా నిర్వికార నిశ్చలచిత్తమును సంపాదించి తన్మూలముగ ఆత్మ సాక్షాత్కారమును బ్రహ్మానుభూతిని ఉత్తమమైనయున అనేక విహారములందును సాధకుడు చాల జాగరూకుడై మెలగవలెను ఆరోగ్యమును జాగ్రతగ కాపాడుకొనుచుండవలెను.

3 ఆహారనియమము

బ్రహ్మచర్యము కొఱకై మానసికములైన ప్రయత్నములు సల్పు సాధకుడు తన ఆరోగ్య విషయమై అత్యంత జాగరూకత కలిగియుండ వలయును. ఆరోగ్యమే

మహాభాగ్యమునను శక్తి అన్నిరంగములవారికిని అన్వయిం చుండును. ఆరోగ్యముతోడనే మనుజుడు సాధన ఎట్లు చేయ గలడు! ఒక గంటసేపు ఆసనముపై కూర్చొనవలసియున్నచో ఆరోగ్యము లేని వానికి అది ఎట్లు సాధ్యపడును? కడుపు నొప్పి గాని, తలనొప్పిగాని పంటినొప్పిగాని యున్నచో ధ్యానమందు ఏకాగ్రత ఎట్లు కుదురును? అ శక్తి అ బాధయే స్ఫురింపచుండును. ఆ నొప్పియే అనుభవమునకు వచ్చుచుండును. ఆరోగ్యము లేనిచో ఏమి? మనకు కావలసినది భక్తికదా వైరాగ్యము కదా ధ్యానము కదా విచారణకదా అని చెప్పినచో అది అనుభవరహిత మగు వాక్యమే కాగలదు

శరీరమాద్యం ఖలు ధర్మసాధనమ్ మొదట ఆరోగ్యము తరువాత ధర్మసాధనము అని పెద్దలు చెప్పిన దాని అంతరార్థమిదియే అయియున్నది కావున ప్రతివారును ఏ క్షేత్రమున నున్నను సరియే తమ ఆరోగ్యమునుగూర్చి ప్రత్యేకశ్రద్ధ చూపించవలసియుండును మొట్టమొదట ఆహారనియమములు తగిన కట్టుబాటు కలిగియుండవలెను ఆహారమువలన మనమది ఉపయోగపడు అంశమేమనగా ఆహా రముచేతనే రక్తము ఏర్పడును రక్తము క్రమక్రమముగ పరిణ మించి శుక్రముగ మారును ఆహారము రజోగుణయుక్త మైనచో ఆయనచో మనస్సున్ను రజోగుణాత్మకముగ మారును రజస్తమస్సులుయుక్త మనః (కావున మనస్సు

కర్మ నియుక్తావది) అని శ్రుతిమస్తు ఈ సత్యమునే ఉద్ఘాటించు
చున్నది ఒకవేళ ఎవరైన ఆహారమును చిన్నవిషయముగా
భావించినను ఒక్కొక్కప్పుడు చిన్న విషయములందే
అజాగ్రతయే పెద్ద పెద్ద ప్రమాదములకు తెచ్చిపెట్టుచుండును
రైలుపట్టాలకు బిగించియుండబడు చిన్న చీలగాని ట్టుగాని
వదులుగా నున్నచో దానివలన పట్టాలు కదలి రైలంతయు
పడిపోవు ప్రమాదముకలదు కనుకనే కొందఱు రైల్వే వా
వారలు గంటగంటకు ఆ చీలలను రక్షణ చేయుచు అవసర
మైన చోట సుత్తితో కొట్టుచుందురు కావున ఆరోగ్యమునకు
ప్రధాన హేతువైన ఆహారవిషయము త్రోసిపుచ్చదగినది
కాదు దానిని గూర్చి ఎంతయో శ్రద్ధ వహించవలసియున్నది

ఆహారము అత్యంత ముఖ్యముగా నెంచవలసిన అది
(1) సాత్త్వికాహారము (2) మితాహారము (3) వైరాగ్యా
హారము (4) న్యాయార్జితాహారము అనియనవచ్చును ఈ
నాలుగు విధముల శుద్ధముగా నున్నపుడు మాత్రమే ఆయుర్వృద్ధి
శరీరమునకు ఆరోగ్యముగ తేజోవంతముగ బలవంతముగ
నొనర్చుటయే కాక మనస్సును స్వచ్ఛముగ నిశ్చలముగ
ఆధ్యాత్మ జ్ఞాన సంపన్నముగ నొనర్చును అట్టి విషయ
మున నైన నియమములు పాటించక అజాగ్రతగను నీ ఇష్టము
వచ్చినట్లు తినివేయుచు, జిహ్వాచాపల్యమునకు లోనై
ఇంద్రియములకు దాసులై మెలగుచుండుట వలననే నేడు
ఆరోగ్యము చెడిపోయి వైద్యశాలలందు మనస్సు

శత త్రింశత్ ఒక [illegible] ప్రవర్తించినను సరిగా నిలువక నానా బాధలను పొందుచున్నారు

ఆహారనియమములలో మొట్ట మొదటిది సాత్త్వికాహారము శ్రీకృష్ణపరమాత్మ గీతలో 17 వ అధ్యాయమున మూడు విధములగు ఆహారములను గూర్చి (అనగా సాత్త్విక రాజస తామసాహారములను గూర్చి) ప్రస్తావించి సాత్త్వికాహారమునే ప్రోత్సహించెను. ఆయువును, మనోబలమును దేహబలమును ఆరోగ్యమును సౌఖ్యమును ప్రీతిని బాగుగ వృద్ధి నొందించునదియు, రసముగలదియు చమురుగలదియు దేహమునందును చాలకాలము ఉండునదియు మనోహరమగు [illegible] యగునది ఆహారములు సాత్త్వికములనియు చేదుగాను పులుపుగాను ఉప్పగాను ఎక్కువ వేడిగాను కారముగాను దప్పిగొనునదిగాను మిక్కిలి దాహమును కలుగజేయునదిగాను ఉండునదియు శరీరమునకు దుఃఖమును మనస్సునకు వ్యాకులత్వమును కలుగజేయునది రాజసాహారములనియు [illegible] దుర్గంధపూరితమైనది [illegible] తామసాహారములనియు గీతాచార్యులు చెప్పియుండిరి [illegible] ఆరోగ్యము [illegible] ధ్యానాదులు [illegible] ఆహారము [illegible] సాత్త్వికాహారమునే సేవించుచుండవలెను

[illegible] అట్లు కాక మొదటిది [illegible] సాత్త్విక [illegible]

ప్రవర్తనను గల భేదము సర్వులు ఎరింగినదే కదా అది
గాక కొన్ని ఆహార భేదముల వలననే వానికి గుణభేదము ఏర్పడి
నది మార్గ ధ్యానము చక్కగ జరుగవలెనన్న మనస్సు
నిశ్చలముగ స్థిరముగ నుండవలెనన్న సాత్త్వికాహారము
తప్పక చేయవలసియున్నది ఆరోగ్యమాత్రముగా ఇది
ప్రధానమైనది

ఇక ఆహార నియమములలో తెలుపవది మితాహారము
ఆహారము సాత్త్వికమైనప్పటికిని అధికముగ తినరాదు
హితమైన ఆహారమును మితముగ స్వీకరించవలెను. నాత్యశ్న
తస్తు యోగోఽస్తి అతిగా తినువారికి యోగమునందు
నిలుకడ సంభవించదు¹ అని గీతాచార్యుడు చెప్పనే
చెప్పెను యోగమే కాదు ఆటుంచి ఆరోగ్య దృష్ట్యా
చూచినను అమితాహారము పనికిరాదు దానివలన
ఆరోగ్యము చెడుటయేకాక ఒక బీదవానికి పెట్టుటకై
మిగులు ఆహారమును తస్కరించినట్లు కాగలదు. మితాహార
మును తీసుకొని మిగిలిన ఆ ముద్దను బీదవానికి పెట్టినచో దాని
వలన ఆరోగ్యము పుణ్యము అను రెండు లాభములు
చేకూరినట్లు కాగలదు.

ప్రపంచములో బాధపడువారు ఇద్దరు అతిగా
భుజించి జీర్ణము కాక క్రిందమీద పొర్లుచు నానాబాధలు పడు
వాడు ఒకడు ఆకలితో అలమటించువాడు మరియొకడు
ఆకలి బాధకంటె అజీర్ణ బాధ చాల ఘోరము అదుపు తప్పి

తినకేల ? తినుటకు అవస్థపడనేల ? శాస్త్ర నాలుకపై బలిమి కలదయినను గలిగి బలవంతుడ్డ కమ్మగా గాక తిని ఆరోగ్యము గాపాడుకొనుట శ్రేయస్కరము అటులకనుకు గలుగుధించి రెండు ఇంద్రియములు కలవు. ఒకటి నాలుక రెండవది పొట్ట. పొట్ట అమాయకమైనది. నాలుక ప్రమాదకరమైనది. భుజించునప్పుడు కడుపు నిండ పోవుచుండగా అది నాలుకను హెచ్చరించును: ఓ నాలుకగారూ ! ఇక దయచేసి ఆపండి చోటులేదు. కాని నాలుక దాని మాటను ఖాతరు చెయ్యక ఈ ప్రకారముగ బదులిచ్చును: ఓ పొట్టగారూ ! మంచి మంచి భక్ష్యములు సిద్ధముగా నున్నవి. భగవత్ప్రసాదము ఆయురు ఈ ప్రకారముగ పొట్టయొక్క హెచ్చరికను తిరస్కరించి అతిగా తిని కష్టము చేసికొనును మనుజుడు నానా బాధ ల పొందు చుండును కాని నిజమగు పొట్ట చేయు హెచ్చరికను నాలుక పాటించినచో వ్యక్తియొక్క ఆరోగ్యము చక్కగా నుండి ఆధ్యాత్మిక సాధన ధ్యాన భవ దైవచింతన యోగ క్రియలు ఇందు, లోక ఎల్ల కాల కార్య నిర్వహణకు అనుకూలించి ఎన్నిక కలదు కాని అవాల్లాగాపడ్డమనుచే మనుజుడు ఇంద్రియములతో వ్యాధిగ్రస్తుడై అల్పజీవిక ఆరోగ్యమును చెడగొట్టుకొని దైవ ధ్యానము శాంతి దూరమగుచున్నాడు

శరీరము ఒక బస్సు. బస్సులో కొట్టివ్వు ఇనుము కూర్చుండి నేను మనసుతో మార్గమధ్యమున ప్రమాదము

వాటిల్లవచ్చును. కావుననే జిహ్వలోనగాని కామరోగా
వలనంత జనమునే తీనరాదు లోనున ప్రభుత్వము కొనవలె
చేసినది ఎక్కువగా తినుగాని వచ్చినచో ఓవర్ లోడ్ చేసి
క్రింద వారిని అరెస్టు చేయుదురు. అట్లే శరీరమను బండిలో
అధిక అనువును చేయక జాగ్రతగా నడిపించుకొని పోవలెను.
ఆరోగ్యము మహాభాగ్యమను మాట మరిని విస్మరించరాదు.

ఒక గ్రామములో ఒక వైద్యుడు గ్రామాంతరము
నుండి వచ్చి ఒక ఇంటిని అద్దెకు తీసుకొని బోర్డు కట్టి అచట
తన వైద్య వృత్తిని ప్రారంభించెను. కాని సంవత్సరము గడచి
నను ఒక రోగి కూడ మందు కొఱకై అతని వద్దకు రాలేదు.
అతడు ఆశ్చర్యచకితుడై గ్రామవాసులను ఆ విషయమై
అడుగగా వారిట్లు చెప్పిరి. మహాశయా! వారాప్ప రెండు
సంవత్సరముల క్రిందట మా గ్రామమునకు ఒక సాధువుగారు
వచ్చి గ్రామస్థుల దగ్గర వసించి ఆహారమును గూర్చిన
రెండు సూత్రములను చెప్పిరి. వాటిని తప్పకుండగా మేము
నుటలో ఆచరణయందుంచుచుంటిమి. అట్లు పాటించినచో
ఆయురారోగ్య సంపన్నులై బిడ్డలుగలవారమై శోభించి
చుచున్నాము. ఆ సూత్రము లేవియనగా — (1) భుజించు
నప్పుడు ఇక ఒక ముద్దతినినచో కడుపు పూర్తిగ నిండును
కోలకున్నప్పుడు ఆ ముద్దను తినరాదు. అంతటితో భోజనమును
ఆపివేయవలెను. అనగా ఒక ముద్ద తక్కువగనే తినవలెనన్నది
(2 భోజనమునకు భోజనమునకు మధ్య ఏమియు తినరాదు.

చిరుతిండి మానివేయవలెను - ఈ ప్రకారముగ ఆ సాధువు గారు సకోపముగా బుద్ధితో బోధించిన ఆహార సంబంధమైన రెండు సూత్రములను మేము కడు శ్రద్ధతో పాటించు చున్నాము. అప్పటినుండియు మా ఆరోగ్యము చాలా చక్కగా నుండుచున్నది! గ్రామస్థుల ఆ వాక్యములను విని వైద్యుడు సాధువు గారి ఆరోగ్య సూత్రములను, గ్రామస్థుల పరిపూర్ణ విశ్వాసమును, అచంచల దీక్షా నిర్వహణ బుద్ధిని తెలుసుకొని ఆనందపడెను కాబట్టి ఆరోగ్యమును జాగ్రత్తగ కాపాడుకొనదలచువారు, ధ్యాన ధ్యమస్థానములను చక్కగ కొనసాగింపదలచువారు ఆహార విషయమున సంయమశీలురై మెలగవలెను

ఆహారనియమములలో రెండవదియగు మితాహారమును గూర్చి తెలిసికొనవలసిన అంశములు ఇంకను చాల కలవు. కొన్నిటిని గూర్చి విచారించెదము. బ్రహ్మదేవుడు మానవుని శరీరమును సృష్టి చేసినప్పుడు అందలి ప్రధానముగ మను శిరస్సులో రెండు కండ్లు, రెండు చెవులు, రెండు ముక్కురంధ్రములు - ఈ ప్రకారము అన్నియు రెండు రెండుగ పెట్టి, నోరుమాత్రము ఒక్కటిగ ఏర్పాటుచేయుట గమనించవలసినది. నోర్లు కూడ రెండుగ పెట్టవచ్చుగదా! అట్లు పెట్టలేదు? దానికి కారణము కలదు. మితముగ తినుము, మితముగ మాట్లాడుము-అని దానిద్వారా భగవంతుడు బోధించుచున్నాడు

యోగశాస్త్ర ప్రకారం ధ్యానం వాక్కులోని కంఠము దొక్క వాక్కును వాగింద్రియమైన నోటి నందును ప్రాధాన్యతను వ్యక్తము చేయుచున్నది. మాటలు అను ఒక్క పనియే గలదు. చూపు వినుట ఆ పనిమాత్రమే కలదు. కాని నోటికి మాట్లాడుట భుజించుట అను రెండు పనులు గలవు కావున అది బలమైన ఇంద్రియము. దానిని జయించుటకై సాధకుడు మౌన ప్రయత్నము చేయవలెను. అదుపు లేని నో టితో [illegible] మాట్లాడరాదు. మితభోజనము మితభా షణము చాల శ్రేయస్కరము ఎక్కువ నో రోగము సిద్ధించుట ధ్యానము కుదరదని శ్రీ వారు [illegible] సెలవిచ్చియున్నారు (నాలుక రోగి [illegible] కావున అనారోగ్యము [illegible] [illegible].

ఎక్కువగా గాలి పీల్చకుండ ఎవరును ఎ గాలిని పీల్చుట లేదుగదా ఎంత అవసరమో అం [illegible] [illegible] పని చేయుచున్నదిగదా [illegible] [illegible] [illegible] గాని ఎక్కు పీల్చవని ఎవరును ఎక్కువ ప్రాణము తీయుగదా! ఎన్ని అవసరమో అన్నియే ప్రాణమున్నారుగదా! అట్లే [illegible] [illegible] [illegible] ఎంతఅవసరమో అం ప్రేమపూర్వకము ఒక [illegible] అన్నమువుట్టినదో

అవసరమైనంత మాత్రమునకే తక్కువదానిని వదలివేయును.
అట్లే బహుగ్రాసముండు గడ్డివేసినచో అవసరమైనంత తిని
తక్కువదానిని వదలి వెళ్లిపోవును. కాని మానవుడు అట్లు
చేయుచున్నాడా? ఎక్కువగా తిని రోగములు కొని తెచ్చు
కొనుచున్నాడు.

హితభుక్ , మితభుక్

అని పెద్దలు బోధించిరాను. సాత్వికాహారమును మితముగ
సేవింపుమని దాని అర్థము

ఒక పడవలో ప్రయాణించునపుడు నావికుడు ఎక్కువ
మంది ప్రయాణికులను దానిపై ఎక్కింపడు. అట్లు ఎక్కించినచో
నావ, మునిగి, మునిగిపోవును అందరు గంగపాలై
పోవుదురు అట్లే విమానము మొదలైనవానియందు
ప్రయాణించువారికి సామాను (luggage) ఎక్కువ ఉంచ
కూడదు ఉన్నను తీసికొనిపోనివ్వుటకు అధికారులు అను
మతించరు అట్లే ఆధ్యాత్మికగగన వీధులలో విహరించదలంచు
సాధకులు అధికాహారముచే తమ దేహములను భారవంతము
లుగ చేసికొనరాదు. ధ్యానమునకు కూర్చుండి కండ్లు
మూసికొనినపుడు దేహము ఏ మాత్రము స్ఫురించరాదు.
దూది పింజవలె, తేలికవలె అది తోచవలెను. అప్పుడు
మాత్రమే మనస్సు ఊర్ధ్వముఖముగ పయనింప అవకాశ
ముండును. అట్లు కాక అధికాహారముచే శరీరము బరువుగ
తోచినచో దేహభావన మఱచుట అసాధ్యము. అట్టి స్థితిలో

ధ్యానము జరుగనే జరుగదు కావున మితాహార సేవ ము
సాత్వికులకు అత్యవసరము

మితాహారమునవలన రెండు గొప్ప ప్రయోజనములు
సాధింపబడగలవు ఒకటి ఆరోగ్యము తద్ద్వారా ధ్యాన
సిద్ధియును. రెండవది సప్రాణులు వినియోగించుటకు మిగిలిన
ప్రసాదమును మిగుల్చుకొని తద్ద్వారా పరోపకారమును
చేసినవారగుట పుణ్యసంపాదనమును గావించుకొనుట
అధికాహారమువలన అనారోగ్యము కలిగియుండుట ద్వారా
శరీరబాధను కొనితెచ్చుకొనుట సప్రాణులకు సహాయము
చేయకుండుట అన్నదానమును గావించుటకు అవకాశము
లేకుండుటవలన దొరకవలసిన పుణ్యమును పోగొట్టుకొనుట సంభ
వించును. కావున రెండువిధముల అధికభోజనము నష్టము సంభవించును

అతి సర్వత్ర వర్జయేత్

అని పెద్దలు పలికిరి. బోధించియుండిరి ఈ
సూత్రము ఆహారవిషయమున ఇంకను ఎక్కువగ అన్వయించును
ఒక దీపమునకు వత్తి పెంచినచో జ్యోతి మండబట్టుపోవును
తగ్గించినచో ప్రకాశము మందమైపోవును సమ్యకరముగా
ఉంచినచో కాంతియు ప్రకాశమానముగ వెలుగుచుండును
అట్లే శరీరమునకు ఆహారమును మితిమీరి చేసినచో రోగగ్రస్త
మగును. ఆహారము పూర్తిగ తగ్గించినచో శక్తిహీనమై వ్యా
కార్యము చేయుటకును వీలుపడకుండును కనుకనే గీతా
శాస్త్రము యుక్తాహారవిహారములను గూర్చి నొక్కిచెప్పి యున్న

మార్గమును అవలంబించువాడు కృతకృత్యుడని బోధించెను. కాబట్టి ఆహార నియమములై సాధకుడు అతియోగరహితుడై, అప్రమత్తుడై మెలగుచు యీ దేహము అప్పనీయక యుండుకొనుచు ఏకేంద్రియమును అదుపులో నుంచుకొనుచు ఆరోగ్యమును, దర్శ కాంతిని బొందుగాక!

సంసారమను సముద్రమునందు దేహమను నావపై నీవుడు ప్రయాణము సాగించుచున్నాడు. సామాన్యముగ మనవ ననుప్రవాహము అతిబాధ గలదై మంచి యుక్త స్థితిగతులను అనుక్షణము విచారించుచుండును. దాని శ్రీమైన పగులిచ్చినదా, రంధ్రముపడినదా, దారిమారిన బరువు మోయుచున్నదా, అదుపుతప్పి ప్రయాణించుచున్నదా, వేగమెట్లున్నది మున్నగు విషయములను అహర్నిశము అతడు పర్యాలోచించుచుండును. అట్లే మానవుడు తన శరీరమును నావపై సంసార సాగరమున ప్రయాణించుచు మోక్షమను ఆవలి తీరమునకు పోవ నుద్యుక్తుడగుచున్నాడు. కాబట్టి శరీరమను నావను సర్వ విధముల శారీరకములను సూర్చుతు ఆరోగ్యమును కూర్చుచు పదే పదే జాగ్రత వహించవలసియున్నది ఆహారనిగ్రహము చక్కగ పాటించవలసియున్నది

ఆహార నియమములలో తెలుపబడియుండు మితాహారమును గురించి ఇప్పుడు విచారించుచున్నాము. ఏకభుక్తే సదా రోగముక్తః ద్విభుక్తముగలవాడు రోగరహితుడై యుండునని పెద్దలు చెప్పుదురు. ఒకవేళ అల్పసాధ్యమునకు తక్కువ

కొంత పూటలు ఫలాదులను సేవించవచ్చును శరీరము
ఆరోగ్యవంతముగను, ధ్యానాదిసాధనలు నిరాటంకముగ
జరుపుకొనుటకు తేలికగను ఉండునట్లు చూడవలయును

Eat to live live not to eat

జీవించుటకు తినుము తినుటకు జీవించకుము అను
నానుడిగలదు కొందరు ప్రొద్దస్తమానము ఏదియో తినుచునే
యుందురు మరికొందరు అపరిమితముగ చిరుతిండ్లు తినుచుందు
దురు. అట్టివారికి డబ్బు సెలవైపోవుట ఆరోగ్యము చెడు
టయు అను రెండు అనర్థములు వాటిల్లుచుండును ఆహార
నియమము ఆధ్యాత్మిక సాధనలలో అతి ముఖ్యమైనది
కాబట్టియే శ్రీకృష్ణపరమాత్మ దానిని గూర్చి గీతయందు
అనేకచోట్ల ప్రస్తావించుచుపోయెను యుక్తాహార గీతను పరి
గణనము చేయు దయయుయునకూడ లిఖ్యాతి (సాధకుడు
మితాహారియై యుండవలెను) అని శాస్త్రాలలో ఆహార సంబంధ
మైన సూచనలను చేసెను

ఆహారమును మందు వలె సేవించవలెను —

భిక్షౌషధ భుజ్యతాం

అని శ్రీ శంకరాచార్యులవారు తమ సాధన పంచకమున చెప్పి
యున్నారు ఔషధమును ఎవరును ఎక్కువగ తినరు ఎంత
మందు సేవించుచున్నా ఒక ఔన్సుగాని రెండుఔన్సులుగాని
ఒక చిన్న మాత్రగాని ఒక చిన్న మందు పొట్లము
గాని ఒకటాబ్లెట్‌గాని తీసికొందురు డాక్టరుగారూ! పెద్ద

"మాత్రే ఇత్యంతీ" - అని యెవరును అనగను. ఈ ప్రకారము మందు విషయమై సహజముగనే మానవులెల్లరు మితిని కావాడుచున్నారో, అట్లే ఆహారవిషయమైకూడ పరిమితిని కావాడుట శ్రేష్ఠమని, సాధకులకేకాక ఎవరికైనను ఈ నియమము చాల శ్రేయస్కరమనియు అనుభవజ్ఞులైన మహనీయులు చెప్పుదురు

శాస్త్రములందు మితాహారమును గురించి ఈ ప్రకారముగ చెప్పబడెను—

ద్వాభాగౌ పూరయేదన్నై। స్తోయేనైకం ప్రపూరయేత్
మారుతస్య ప్రచారార్థం చతుర్థ మవశేషయేత్

పొట్టయొక్క రెండుభాగములను అన్నము, కూర, పులుసు, మజ్జిగ మున్నగువానితోను, ఒక భాగమును మంచినీటితోను నింపి మిగిలిన ఒక భాగమును గాలి సంచారమునకై ఖాళీగా మంచవలయుననీ—ఇదియే మితాహార లక్షణము—అని ఈ శ్లోకము యొక్క అర్థము

ఆహారమును భుజించుటకై వచ్చి కూర్చొనునప్పుడను ఆకలి చురుకుగా నుండునో, ఆహారసేవనానంతరము కూడ అంత చురుకుగా నుండవలెను. మితాహారమును సేవించినప్పుడే ఇట్టి స్థితి సాధ్యమగును ఎక్కువగ తినినచో అసలు పీటపైనుండి లేచుటయే చాల ప్రయాసగ నుండును అట్టి అమితభోజనప్రియులు భక్తాయాసముచే బాధపడి నానా యాతనలు పొందుచుందురు. ఎక్కువగ తినసేల, ఇట్టి అవస్థలు

ఎట్లనగా ! ఈ సందర్భమున భాగవతమున చెప్పబడిన ఈ శ్లోకము చట ఉల్లేఖింపబడియున్నది—

యావద్భ్రియేత జఠరం తావత్స్వత్వం హి దేహినాం
అధికం యోఽభిమన్యేత స స్తేనో దండమర్హతి

పొట్టకు ఎంత అవసరమో అంత మాత్రమే సేవింపవలెను అంతమాత్రపు ఆహారముపైననే మానవునకు హక్కు కలదు అధికముగా సేవించువాడు దొంగయేయగును అట్టివాడు దండనకు అర్హుడు ఆ ప్రకారమే యోగవాసిష్ఠమందును శ్రీ వసిష్ఠమహర్షి ఆహారము ప్రాణసంరక్షణకొఱకే గాని భోగవిలాసముల కొఱకు కాదని స్పష్టీకరించిరి ఎట్లనిన—

ఆహారార్థం కర్మ కుర్యాదనింద్యం
కుర్యాదాహారం ప్రాణసంధారణార్థం
ప్రాణాస్సంధార్యాస్తత్త్వజిజ్ఞాసనార్థం
తత్త్వం జిజ్ఞాస్యం యేన భూయో న దుఃఖం

ఈ ప్రమాణములను అనుసరించి ఆహారమును కార్యసాధనకొఱకే చేసికొనవచ్చును ఆహారము ప్రాణ సంరక్షణకొఱకు మాత్రమే సేవించవలెను అనగా బ్రతుకుటకు మాత్రమే ఆహారము గైకొనవలెను ఇక బ్రతుకుట దేనికొఱకనగా భగవత్తత్త్వమును తెలిసికొనుటకొఱకు భగవత్తత్త్వమును ఎఱుగుట తెలిసికొనవలెననగా ముక్తి నొందుటకు జన్మరాహిత్యము నొందుటకొఱకు

ఈ ప్రకారముగ శ్రేష్ఠ ధాన్యములు తినుటే ఉపేక్షము కాక, రోగములకు ఔషధము కాక, తృప్తి మహాశ్రమముగా పక్వముగ చెప్పబడెను కొంతకాలము పిండివంటలు కొరకై, ఎంతవారో ప్రాణము తెచ్చుకొనుచున్నారు అని పెద్దలనుట మును తెచ్చుటకే కాని ఆరోగ్యమును కాపాడుటకై ఆహారము వలయునని పై చెప్పు అధిక సేవనముచే అనారోగ్యము ఎవి కలుగ జేయును. ఆరోగ్య శాస్త్రమై ఒకింత ఆరుచి గలిగి అది కొంచెము రుచులన్నిటిని ఇచ్చునట్టిదైతే, అది వాంఛించిన విధముగా సమకూర్చుటకై, శరీరధారుల శరీర స్థితికి అవసరమైన ఆహారమునే సేవించుట ఉత్తమము

స్వాద్వన్నధః యు ...
నిత్య ... సుస్వ్యాయామ

అని శ్రీ శంకరులు ప్రస్తావించినట్లు రుచులు కోరక, అవసరములు తీర్చుకొని సాధకుడు వాగింద్రియము సంయమము కలవాడై ఆరోగ్యమును ఉద్ధరక కాపాడుకొనుచు క్రమముగా ఆధ్యాత్మిక పథమున ముందునకు కొనసాగిపోవలెను

జీవితములో ఎక్కువ భాగమును ఇతరులకు అపహరించుచున్నారు వారే అహారము, నిద్ర, ఆ రెండిటిని వశము (Control) నందుంచుకొనదగిన పద్ధతులను ఎంతవరకు పరుగుము. అధిక సేవనముగ, నిద్రయందు పరిమితిని అవలంబించినచో శ్రేయస్సు కలిగించుటకై ప్రయత్నము

పెరుటకు పోలేదు నయుయను అభిరుచుచుండును శరీర
ములో ప్రధానమైనది వీర్యసంపదనము వైవబించిన వానిని
స్మరించి జనులు ఈశ్వరములను ప్రపంచిక విషయములు
లతో పనికిరుచున్నారు. కాబట్టి వీర్యపు శాశ్వతముగ
పరిరించు వీర్యము భగవద్భక్తి ఆత్మ విచారణ యున్నగు
వి గొఱుత్తై నయుయముల ఎంత మిగుల్చుకొనిన అంత
ఆచిది. వీర్యము చారిబత్తేయుపంటిది చారిబత్తేయుయు
బందుగనే జాగ్రతపడుచుకొనువాని ప్రవాహము పవిధమైన
తీరుపులు లేక నవ్యయముగా జరిగిపోవుచున్న వీర్యము
స్థంభనము చేసి ఎట్టివల వద్దకైనే కలుగుచుండును కాభున
కదా! శ్రేయమును కల్గచేయు వీర్యసంపాదన
మయమైన చిత్రము కమ్మాలోలాత్మకై యుండి సమయమును
దారీరాయయందు వృధాగా గడిపివేయక క్రమశిక్షణతో
నిని అవశ్యకమందుండుగాని అవసరమైనంత మాత్రమే
పను అవసరమైనంత కాలమే నిద్రించుచు మిగతా
సమయమును తన శ్రేయాభివృద్ధికై వినియోగించుచుండ
వలె నీతో అమూల్యమైన మానవజీవితము వ్యర్థమై
పోవు.

మితాహారము వలన వైద్యసహాయము నవయను
లేకనే మనుషులు పెరుగుటకేకాక ఆరోగ్యమున్న జనులకు
కూడ కలదు మితాహారము తినవారనునతో సమానమని
ద్రుడు చెప్పుటను అధికాహారమునే శరీరమునకు తగదు

నిద్రించుచుండును ఒక ఫ్యాక్టరి నిరంతరము పని చేయు చుండినచో చెడిపోవును గదా! కనుకనే వారమునకు ఒక రోజు దానికి విశ్రాంతి ఇవ్వబడును. అట్లే శరీరమునకున్ను - సమస్త అవయవముల కొరకు ఉపవాసము ద్వారా విశ్రాంతి నొసంగుట శ్రేయము. తక్కిన దినములందును మితాహార మునే దేహమునకొసంగ వలెనుగాని పొట్టను బిగువెక్కునట్లు చేయరాదు. సాత్త్వికాహారము వలన, మితాహారము చేతను శరీరమున్ను, మనస్సున్ను ఆరోగ్యవంతముగా నుండునని శాస్త్రములు ఘోషించుచున్నవి.

'ఆహారశుద్ధౌ సత్త్వశుద్ధిః, సత్త్వశుద్ధౌ ధ్రువాస్మృతిః, స్మృతిలంభే సర్వగ్రంథీనాం విప్రమోక్షః' అని ఉపనిషత్తులు ఈ భావమునే స్పష్టీకరించుచున్నవి. ఆహారశుద్ధిచే రక్తము శుద్ధమగును, రక్తశుద్ధిచే మనస్సు శుద్ధమగును దానిచే భావములు శుద్ధపడును. ధ్యానాదులున్ను చక్కగ జరుగును.

పదార్థములు బాగుగానున్నవని కొందరు కడుపు పట్టి ఎక్కువగా తిని, జీర్ణించుకొనలేక, నానా బాధలను పడు చుందురు. ఇట్టివారలకు ఏనాటికి శాంతము. ప్రాచీనమైన రోమ దేశీయులు జిహ్వేంద్రియమునకు తృప్తిగ ఎక్కువగా తిని, కక్కుకొని మరల తినుచుండువారట! జాగరూకత చేసి నాలుక ఒనగూర్చు ముఖ్యముగ త్రొక్కిపట్టి ఏసుప్రభువలె స్వాధీన పరచుకొనవలెను. కాబట్టి నియమము చాల అవసరము.

ఒకచోట విందు జరుగుచుండెను. నాలుకపై అదుపు తప్పిన కొందరు దానిలో పాల్గొని పిండివంటలను తినుచు ఎడవ లేక తపించుచుండగా మహాత్ముడు అతని లోపమును పరిస్థితి గమనించి అతని ప్రశాంతముగ హితబోధ గావించె ను నాయనా! ఒక బండి లాగాని బస్సులోగాని ఎక్కువమందిని కూర్చొనబెట్టినచో అది విరిగిపోవును కావున నాలుకపై కంట్రోల్ లేక పెట్టి ప్రభుత్వమువారు శిక్ష విధించుదురుగదా! అట్లే శరీరమును కూడ అతిహారసేవనముచే బరువెక్కించిన చో దైవప్రభుత్వమువారు కూడ వారికి శిక్ష విధించుదురు రోగమే ఆ శిక్ష! అశాంతియే ఆ శిక్ష. కావున ఇక మీదట దైవము జాగరూకతపై శరీరమును బాధింపక నాలుకపై నియమము కలిగి మితముగనే భుజింపుము అతని వాక్యము లను విని తిండిపోతు ప్రమాదము నేడుగాని తప్పిపోవుట సక్రమముగ వ్యవహరించవలెనని నాలుకకు లొంగక యుండు టనియు వరికి చాలిపోయెను

కావున మునుముందువులగువారు ఆహారవిషయమై సంయమము కలిగియుండి సాత్వికాహార మితాహారము లనే సేవించుచు బ్రహ్మచర్యమును లోపముగాక ఇంద్రియములను అదుపులో నుంచుకొని క్రమముగను దైవధ్యాన ఆత్మవిచారాదులందు గడుపుచుండు టుర యుగు ప్రణీతను గావించుకొనవలయును

సుస్థితి నేర్పడుచుండును. ఒక ఫ్యాక్టరీ యందలి యంత్రము పని చేయు చుండినచో చెడిపోవును గదా. కనుక వారమునకు ఒక రోజు దానికి విశ్రాంతి ఇచ్చుచుందురు. అట్లే శరీరమునకున్ను - పదునైదు రోజుల కొకసారి ఉపవాసము ద్వారా విశ్రాంతి నొసగవలెను. ఉపవాసము తక్కువ దినములందును మితాహార మునే దేహమునకొసంగి ఎక్కువగాని పొట్టను బరువెక్కునట్లు చేయరాదు. సాత్వికాహారము మేలను, మితాహారము చేతను శరీరమేగాక, మనస్సున్ను ఆరోగ్యవంతముగా నుండునని శాస్త్రములు చెప్పుచున్నవి.

'ఆహారశుద్ధౌ సత్త్వశుద్ధిః, సత్త్వశుద్ధౌ ధ్రువాస్మృతిః, స్మృతి లాభే సర్వగ్రంథీనాం విప్రమోక్షః' అని ఉపనిషత్తులు ఈ భావమునే స్పష్టీకరించుచున్నవి. ఆహారశుద్ధిచే సత్త్వము శుద్ధమగును, సత్త్వశుద్ధిచే మనసు శుద్ధమగును. దానిచే జ్ఞానములు వృద్ధిపొందును. ధ్యానాదులున్ను చక్కగ జరుగును.

పదార్థములు బాగుగానున్నవని కొందరు కడుపార తిని ఎక్కువగాతిని, జీర్ణించుకొనలేక, నానాబాధలను పడు చుందురు. అల్పాహారమే మేలని శాస్త్రము. పూర్వమొక రాజు జిహ్వేంద్రియమునకు పూర్తిగ వశుడై, ఎక్కువగా తిని, కక్కుకొని మరల తినుచుండువాడట! బాగుగా తిని దేవో నాలుక బలమును ముక్కుకు త్రాడుకట్టి పశువువలె బాగుచ్చి చేయవలెను. కాబట్టి నియమము చాల అవసరము.

4 నిర్దుష్టకర్మ

జీవిత నిర్వహణముకొరకై ఆహారము ఆవసరము కావున ఆహార సంపాదనార్థమై ఏదైన పని చేయవలయుననియు ఏదైన వృత్తిని చేపట్టవలయుననియు పెద్దలు చెప్పుచున్నారు శాస్త్రములన్ను అందుకు అనుమతి నిచ్చినవి. అయితే ఆ చేపట్టునది నింద్యము కానిదై యుండవలెను కాసింతి అధర్మము అన్యాయము అధర్మితో కూడినదని శాస్త్ర సమ్మతముకాదు అది నింద్యమైనది పాపభూయిష్టమై ది అట్టి పని కర్తను చేయు తెచ్చును. నరకమున ఆత్మద్రోహమును కావున అట్టి నింద్యకర్మను ఎవరును ఆచరించరాదు ప్రోత్సహించరాదు

అన్యాయముగ సంపాదించిన ధనముతో పంచభక్ష్య పరమాన్నము లారగించినను ఆ యాహారము జీర్ణముకాదు రోగములే కలిగించును న్యాయముగ సత్యముగ సంపాదించిన కొలది ధనముతో అంబలి తినినను ఆ యాహారము పుష్టికరమై తిన్నవారికి క్షేమమును చేకూర్చును

